నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
సోమవారం నవంబర్ 04, 2024



ప్రభుత్వ పథకాల ఎగవేతకే కుల గణనతో మోసం

నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పథకాల ఎగవేత కోసమే కులగనన పేరుతో మోసం చేసేందుకు సర్వే చేపడుతోందని బీఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట రూరల్ రాజాపల్లి గ్రామంలో మండల పార్టీ ముఖ్య నాయకుల జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణన పేరుతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న బీసీ కుల ఘనన సర్వేపై ప్రజల్లో భయాందోళన నెలకొన్నాయని, బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల వివరాలు తెలుసుకొని రేషన్‌కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగొట్టే ఉద్దేశం కనబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ సర్వేపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రజల్లో ఉన్న అపోహలను భయందోలనలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరములు, క్లస్టర్ ఇంచార్జిలు మోతే పద్మనాభరెడ్డి, కొమ్మాల్ల గోపాల్‌రెడ్డి, మంచిక నర్సయ్యగౌడ్, కట్ల సుదర్శన్‌రెడ్డి, మోటూరి రవి, కడారీ కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివారం మాట్లాడారు. అధిక వర్షాల వలన పత్తి పంట నష్టపోయిందన్నారు. ప్రభుత్వం స్పందించి సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ చెల్లించాలని అన్నారు. రైతు భరోసాను అమలు చేసి పూర్తిస్థాయిలో రుణమాఫీ రైతులకు కల్పించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్రను పోషిస్తూ, రైతులకు అండగా ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగార్జున్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు షేక్ మౌలానా, షేక్ మస్తాన్, జాటోత్ బాలు, గుడిపూడి నాగేశ్వరరావు, మహమ్మద్ అజార్, మచ్చిక అశోక్, బందారపు శ్రీనివాస్, జాటోత్ రమేష్, సైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్, మాజీ సర్పంచులు భూక్య వెంకన్న సుమన్, పోతరాజు కట్టయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ ముద్దన్గుల సంపత్, అంగిరేకుల నాగరాజు అశోక్ నగర్ యూత్ అధ్యక్షులు నోముల నరేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ సాధించిన మీనాక్షికి సత్కారం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పట్టణానికి చెందిన మునిగె చేరాలు కూతురు మీనాక్షి ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు ఆదివారం ఘన సత్కారం చేశారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోనె విజయలక్ష్మి సంపత్,మచినేని మాధవరావు,మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య,ఆదొండ బిక్షపతి,కంటెం ఏకాంతం, అక్కల రమేష్,బరిగేల వెంకటేశ్వర్లు, చిన్నపిల్ల దేవేందర్ తిరుపతి,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.అలాగే వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శాలువాతో సన్మానించి అభినందించారు. పర్వతగిరి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు మీనాక్షిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగిలి బాబు, వల్లందాసు కుమార్, బొమ్మెర రాజు, జిల్లా ధర్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



'దీప్తి' కోచ్ సతీమణికి చెక్కు అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన పారాలింపిక్స్ కాంస్య పతక విజేత జీవంజి దీప్తి తన పాఠశాల కోచ్ కీర్తిశేషులు వెంకటేశ్వర్లు సతీమణికి ఆదివారం రూ.రెండు లక్షల చెక్కును తన కోచ్ నాగపురి రమేష్, దీప్తి కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా కోచ్ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



జానపద గాయకుడు వెంకటేశ్వర్లుకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన జానపద, అభ్యుదయ చైతన్య గేయాల గాయకుడు బరిగల వెంకటేశ్వర్లును ఆదివారం జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవ అవార్డుల ప్రదానోత్సవంలో అవార్డు కీర్తి పురస్కార్ అవార్డు వచ్చిన సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి జిల్లా ధర్మయ్య, ఆర్ఎస్‌పి రాజ్‌కుమార్, జంగిలి బాబు, బొట్ల కిష్టయ్య, చిన్నపాక శ్రీనివాస్, చిన్నపెల్లి దేవేందర్, బొట్ల వెంకటయ్య, బొట్ల కనకరాజు, నరుకుడు రవీందర్, బొట్ల భాస్కర్, వల్లందాస్ వెంకన్న, బొమ్మెర రాజు, జీడి ప్రసాద్,అర్షం దర్గాస్వామి (డీలర్) మునిగే చంద్రశేఖర్, బొట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఉపాధ్యక్షుడికి అరుణ్‌కుమార్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియామకమైన తెలంగాణ ప్రాంతానికి చెందిన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగు నూరి మహేందర్ రెడ్డికి చెన్నా రావుపేట మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాండ్ల అరుణ్ కుమార్ హైదరాబాద్ కొంపల్లిలోని తన నివాసంలో పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఎన్ఆర్ డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-రాయపర్తి

ఎంఎన్ఆర్ లైఫ్ కేర్ క్లినిక్, డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఆదివారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. షుగర్, రక్త, తదితర పరీక్షల కోసం ప్రజలు ఇతర పట్టణ కేంద్రాలకు వెళ్లకుండా స్థానిక మండల కేంద్రంలోనే డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటుచేసి ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎండి నాయిమ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, కంది ప్రభాకర్, పోగులకొండ వేణు,రావుల అనిల్ కుమార్, ముద్రబోయిన సుధాకర్, చందు రాముయాదవ్, ఆర్ఎంపీ వైద్యులు వెంకటేష్, యాకమల్లు, మహేష్ పాల్గొన్నారు.



ఇసుక ర్యాంపులో అదనపు బకెట్ల దందా

పభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా పట్టించుకోని అధికారులు
డీడీల కంటే అదనంగా లారీల్లో ఇసుక లోడింగ్
భారీ యంత్రాలతో పనుల నిర్వహణ
ర్యాంపు ఒకచోట..డంపింగ్ మరోచోట
ఓవర్ లోడింగ్, అతివేగంతో వెళ్లే లారీలపై దృష్టి సారించని అధికారులు
జాతీయ రహదారిపై నిలిపేస్తున్న ఇసుక లారీలు
ప్రయాణికుల, వాహనదారుల ఇబ్బందులు
పంటలు దెబ్బతింటాయని రైతుల ఆందోళన

నవతెలంగాణ-వాజేడు

మండలంలో ఇసుక ర్యాంపులను నిర్వహిస్తున్న నిర్వాహకులు, నిబంధనలు పక్కనపెట్టి లారీల్లో అదనపు ఇసుక లోడింగ్ చేస్తూ, అందిన కాడికి దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని రాంపురం ఇసుక ర్యాంపు నుండి అతివేగంగా జాగ్రత్తగా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలను పట్టించుకునే వారు కరువయ్యారు. ఇసుక రాంపుల్లో భారీ యంత్రాల సహాయంతో ఇసుక లోడింగ్ చేస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పని కల్పించడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ఇసుక ర్యాంపులో అదనపు బకెట్ల దందా

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ర్యాంపులో అదనపు బకెట్ల రూపంలో, నాలుగు నుండి ఐదు టన్నుల ఇసుకను లారీలలో లోడింగ్ చేస్తూ, ఒక్కో లారీ వద్ద 5నుండి 6వేల వరకు అదనంగా సొమ్ము వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి నిర్వహకులు పెద్ద ఎత్తున గండి కొడుతున్నారు. దీన్ని సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అదనపు తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం



ఇసుక ర్యాంపులో అనుమతులకు మించి లోతులోకి వెళ్లి తవ్వకాలు జరపడంతో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని, దీంతో పర్యావరణం దెబ్బతింటుందని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు.

ర్యాంపు ఒకచోట డంపింగ్ మరోచోట

పేరూరు గ్రామపంచాయతీలోని రాంపురం ఇసుక ర్యాంపుకు చెందిన ఇసుక నిల్వలను, ధర్మారం గ్రామపంచాయతీలోని పట్టాభూమిలో ఇసుక డంపింగ్ చేసి, ధర్మారంలోని పంట చేల మధ్య నుండి ఇసుక లారీలు వెళ్లడంతో, దుమ్ము పడి మిర్చి పంటలు దెబ్బతింటున్నాయని, దీంతో రైతులు నష్టపోతున్నామని, తమ గ్రామానికి సంబంధంలేని రాంపురం ఇసుక ర్యాంపు ఇసుక లారీలను, పంటచేనుల మధ్యలో నుండి వెళ్లకుండా నిలుపుదల చేయాలని, ధర్మారం గ్రామపంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

జాతీయ రహదారి(163)పై ఇసుక లారీల నిలిపివేత

వాజేడు వెంకటాపురం మండలాల్లోనే ఇసుక ర్యాంపుల నుండి వస్తున్న ఇసుక లారీలు మండలంలోని చెరుకూరు నుండి మండపాక వరకు, జాతీయ రహదారిపై ఇరువైపులా నిలిపివేస్తూ ప్రయాణం చేసే వాహనదారులకు ఇబ్బందులకు కలిగిస్తున్నారు. అతివేగంతో వచ్చే ఇసుక లారీల వలన మండల ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు.

అప్పుడు సరే ఇప్పుడు ఏంటీ ?

గతంలో పోలీసులు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా



నాలుగు నుండి ఐదు టన్నుల అదనపు ఇసుక లోడుతో వెళ్లే ఇసుక లారీలను గుర్తించి కేసులు నమోదు చేసిన సంఘటనలు వున్నాయి. కానీ ఇప్పుడు ఆ దిశగా పోలీస్ అధికారులు దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా జిల్లా మైనింగ్, టీఎస్‌ఎండిసి, పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టె అదనపు ఇసుక బకెట్ల దందాను అడ్డుకట్ట వేస్తారో లేదో వేసి చూద్దాం.

ఇసుక లారీల వల్ల పంటలు నష్ట పోతున్నాం



ఇసుక లారీలు అధిక లోడ్‌తో, అతివేగంగా వెళ్లడంతో రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది. లోడింగ్‌కు వెళ్లే లారీలు, లోడ్ అయిన లారీలు సైతం రోడ్డుకిరుపులా నిలిపివేయడంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వాహన దారులు, ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు రోడ్డుకిరుపులా ఉన్న పంట పొలాలు, మిర్చి తోటలు లారీల వేగానికి వచ్చే ధుమ్మూధూళితో నష్టపోతున్నాయి. అధికారులు స్పందించి పంటలు పూర్తయ్యే వరకు లారీలను నిలుపుదల చేయాలి.

గౌరారాపు చంద్రశేఖర్ (డీవైఎఫ్ఐ నాయకులు)

ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాటు పూర్తి
అందుబాటులోకి రానున్న ధాన్యం గోదాములు

నవతెలంగాణ-ములుగు



రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పాల్‌సబ్‌పల్లి రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000ఎంటీ గోదామును మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పిఎస్‌సిఎస్ చైర్మన్ సత్తిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్‌తో కలిసి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలోని రైతులు వరి ధాన్యం ఎక్కువగా పండిస్తారనే ఉద్దేశంతో ఎక్కువ సంఖ్యలో గోదాము ఏర్పాటు చేసుకోవడం జరుగు తుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఏసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూ చించా రు.ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగ పడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్‌డ్యాంల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్రం వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి రూ.50కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఓ సర్దార్‌సింగ్, పిఎస్‌సి ఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యావ్యవస్థను బలోపేతానికి ప్రభుత్వం కృషి

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్‌ను మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 16ఏండ్ల తర్వాత పాఠశాల, వసతి గహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ఏడు సంవత్సరాల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40శాతం పెంచడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు. పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు. ఎంపీ బలరాంనాయక్ మాట్లాడుతూ తాను కూడా వసతి గహాలలో ఉంటూ విద్యను అభ్యసించానని, వసతి గహాలలో ఉండే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవిత ఆశయాలను నెరవేర్చుకోవడం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యం లేదని మంత్రి, ఎంపీ దష్టి కి తీసుకెళ్లగా త్వరలో జిల్లా లోని వసతి గహాల్లో వేడి నీటి సరఫరా చేయడం కొరకు సోలార్ వాటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ఎంపి, ఎంఎల్ఏ నిధుల ద్వారా సమకూరుస్తామని మంత్రి, ఎంపీ విద్యార్థినీలకు హామీ ఇచ్చారు.విద్యార్థినులతో కలిసి మంత్రి, ఎంపీ, కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ రామకష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి

హామీల అమలు కోసం కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి
సర్వాపూర్ గ్రామంలో పార్టీ 4వ మండల మహాసభ
ములుగు మండల కార్యదర్శిగా ఎండీ గఫూర్‌పాషా ఎన్నిక

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామం సర్వాపూర్‌లో ఆదివారం ములుగు మండల సీపీఐ(ఎం) 4వ మహాసభ గుండెబోయిన రవిగౌడ్, కొర్ర రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, రైతులు సాగు చేసుకుంటున్నా భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కొందరికి వర్తింపజేసి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వందశాతం రుణమాఫీ చేయాలని లేకుంటే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించి తరుగు లేకుండా రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గుల వాగుతో ఏజెన్సీ గ్రామాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి సాగునీరు కోసం చెక్ డాం నిర్మాణం చేసి ఏజెన్సీ గ్రామ రైతులందరికీ సాగు నీరు అందించాలని కోరారు. లక్నవరం చెరువు వల్ల ముంపునకు గురవుతున్న రైతుల అందరి భూములకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లంపల్లి గ్రామాన్ని మండలం చేయాలని మల్లంపల్లి గ్రామ కేంద్రంగా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, సీపీఐ(ఎం) నాయకులు, తవిటి నారాయణ, బిక్కినేని రామారావు, పుర్రి వేణు, బత్తిని రాజు, బొల్లేని రఘుపతిరావు, బోలెన్ని వెంకన్న, సునీల్, లింగమూర్తి, ఇసం ముత్తారావు, గుంజ రమేష్, ధనసరి పాణి, రవి, తిరుపతి శ్రీను పాల్గొన్నారు.



బీసీ కుల గణన పారదర్శకంగా నిర్వహించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-గోవిందరావుపేట

దేశవ్యాప్తంగా చేపట్టిన బీసీ కుల గణన పారదర్శకంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు. ఆదివారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ బీసీ గణన నిర్వహణకు అదనపు బృందాలను కేటాయించాలని, సర్వే సమగ్రంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయాలని కోరారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయించి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని, ఒకేసారి రుణమాఫీ చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరారు. మధ్యదళారుల నుండి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. అందుకోసం సీపీఐ(ఎం)కార్యకర్తలు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు అంబాల మురళి, తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు, గుండు రామస్వామి, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సామ చంద్రారెడ్డి, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, సప్పిడి ఆదిరెడ్డి ,కొటం కష్టారావు, క్యాతం సూర్యనారాయణ, మహేందర్, గోపిశెట్టి ఐలయ్య ఎస్డి అంజాద్ పిట్టల అరుణ్, సిరిపెల్లి జీవన్ ,రాజు, ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి

పస్రా ఎస్సై అచ్చ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం కృషి చేస్తున్నామని, ఏ సమస్య వచ్చిన నేరుగా పోలీసుస్టేషన్‌కు వచ్చి తమను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ మండల ప్రజలకు సూచించారు. ఆదివారం మండలంలోని గాంధీనగర్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో గ్రామసభ, సమావేశాలు ఏర్పాటు చేసి, సమస్యలుపై చర్చించారు. ప్రధానంగా సైడ్ కాల్వలు, అంతర్గత రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్, దోమల నివారణకు చర్యలు, శాంతిభద్రతల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అదుపుతప్పి గుడికి ఢీ కొట్టిన కారు

ఇద్దరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని మల్లంపల్లిలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్నాయిగూడెంకు చెందిన నలుగురు వ్యక్తులు సత్యనారాయణ (55), రాజేశ్వరావు (51), నాగభూషణం (46), సుధాకర్‌రెడ్డి (54)కారులో హనంకొండకు వెళ్తుండగా కారు అదుపు తప్పి మల్లంపల్లిలో గుడికి ఢీ కొట్టగా అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని వారికి మెరుగైన వైద్యం అందిస్తూ వరంగల్‌లో ఉన్న గార్డియన్ ఆసుపత్రికి తరలించామని 108సిబ్బంది పైలట్ రమేష్, ఈఎంటి నాగరాజు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం నవంబర్ 04, 2024

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామంలో కుల వృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం గట్టు మల్లయ్య తాటి చెట్టు ఎక్కి ప్రమాద వశాత్తు కాలుజారి కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.కుల వృత్తిని నమ్ముకుని తన కుటుంబాన్ని పోసించుకుంటున్న మల్లయ్య చెట్టు పైనుండి పడడంతో కుటుంబసభ్యులు దీనస్థితిలో విలపిస్తూ హాస్పటల్‌కు హుటాహుటిన బయలుదేరారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు చెట్టు పైనుండి పడడంతో తన కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందని బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గౌడ కులస్తులు కోరారు.



ముగిసిన దీపావళి బతుకమ్మ వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న నేతకాని కులస్తులు జరుపుకునే దీపావళి బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామ నేతకాని కులస్తులు దీపావళి పండుగ రోజున బతుకమ్మ ఆడడం ఇక్కడ పూర్వం నుండి వస్తున్న ఆచారం. మూడు రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలకు గ్రామానికి చెందిన నేతకాని కులస్తులు వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డా పండుగ రోజు గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని నేతకాని కులస్తులు, వారి బంధువులతో పండుగ అనందంగా గడిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉత్సవాల్లో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.దీపావళి పండుగ రోజు బతుకమ్మ ఆడడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన దీపావళి బతుకమ్మ ఉత్సవాలు ముగిశాయి.గ్రామంలోని నేతకాని మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, పిల్లా పాపలతో బతుకమ్మను ఊరేగింపుగా బయలుదేరి, డీజే



సౌండ్స్ తో బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య పండుగ జరుపుకున్నారు. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మను ఊరు శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు.దీంతో మూడు రోజుల దీపావళి బతుకమ్మ పండుగ సందడి నేటితో ముగిసింది. ఉత్సవాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు,ఆత్మకూర్ మార్కెట్ వైస్



చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, డైరెక్టర్ జాడి రాజీవ్ గాంధీ, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మా రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, గ్రామ నేతకాని సంఘం నాయకులు శరత్, చేరాలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఉపాధి పోరాటాల్లో యువత భాగస్వామ్యం కావాలి

డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి.

నవతెలంగాణ-నయీంనగర్

ఆశయాల బాటలో డీవైఎఫ్ఐది అలుపెరగని పోరాటం అని, అందరికీ విద్యా ఉపాధి కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, నేటి యువత ఉపాధి పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్‌లో డీవైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డీవైఎఫ్ఐ జెండాను జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ ఎగరవేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడారు. పోరాటం, త్యాగం, పురోగాభివృద్ధి కోసం లక్ష్యాలతో 1980లో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా లో ఏర్పడిన డివైఎఫ్ఐ, జాతీయ ఉద్యమంలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్ఫూర్తితో అందరికీ విద్య ఉపాధి కోసం నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా సమ సమాజ స్థాపన కోసం ఎంతోమంది కార్యకర్తలను త్యాగం చేసిందని అన్నారు. విచ్ఛిన్నకర వేర్పాటువాద ఉద్యమాలకు వ్యతిరేకంగా దేశ సమైక్యతకు పాటుపడుతున్నది డీవైఎఫ్ఐ అన్నారు. ఎక్కడ అవినీతి, అన్యాయం జరిగినా స్పందించి వాటికి వ్యతిరేకంగా యువతను చైతన్యవంతం చేస్తుందని తెలిపారు. దేశంలో మహిళలు, యువతుల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా రక్షణ కల్పించాలని పోరాడుతుందని అన్నారు. ప్రైవేటు హాస్పిటల్‌లో వైద్య వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ, ప్రభుత్వ వైద్యాన్ని మెరుగుపరచాలని,



ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎన్నో ఉద్యమాలు నడిపిన చరిత్ర డీవైఎఫ్ఐకు ఉందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని పోరాటాలు చేస్తుందని చెప్పారు. నేటి పాలకులు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై యువతను ఐక్యపరుస్తూ, మతోన్మాద వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో యువత భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, యంగ్ ఉమెన్స్ జిల్లా కో కన్వీనర్ నాంపల్లి మౌనిక, ప్రజాసంఘ నాయకులు ధరావత్ భాను నాయక్, కంచర్ల కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జట్టి కుమార్, నాయకులు మహేష్, రాజు, అరవింద్, సంతోష్, అనిల్ లు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ - ఆత్మకూరు

అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్ లోని జీఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి కుల గణన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. ఈ నెల 6 నుండి 16 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు. సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్‌లకు సహకరించాలని అన్నారు. పరకాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. మానవతా దృక్పథంతో ఇవ్వాల్సిన



సిఎంఆర్ఎఫ్‌లో కూడా గత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడం సిగ్గు చేటు అన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా నిధులు లేకపోయినా పనులు మంజూరి చేసినట్టు శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేసారన్నారు. సిఆర్ఆర్ కింద రూ.30కోట్ల 20లక్షలు, ఎం ఆర్ ఆర్ గ్రాంట్ కింద రూ.31 కోట్ల 31 లక్షలలు, ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద రూ.11 కోట్ల 25 లక్షలు, ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద రూ. 6 కోట్లు వివిధ అభివృద్ధి పనుల మంజూరికి ప్రతిపాదనలు పంపివ్వడం జరిగిందన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు 932 మంది లబ్దిదారులకు 2కోట్ల 89 లక్షల 64 వేల 500 రూపాయలు చెక్కులను, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 952 మంది లబ్దిదారులకు 9 కోట్ల 53 లక్షల 10వేల 432 రూపాయల చెక్కులను పం పిణీ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో చేపట్టబోతున్నట్టు తెలిపారు. ఈ సమావే శంలో ఆత్మకూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మన్యం ప్రకాష్ రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి, మాజీ సర్పంచ్లు పర్వతగిరి రాజు, కంచె రవి కుమార్, జిల్లా సీనియర్ నాయకులు ఏరుకొండ రవీందర్, ఎంకతాల రవీందర్, అంబటి రాజ స్వామి , బోరిగం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ/ సుబేదారి

కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ డిమాండ్ చేశారు. ఆదివారం కాజీపేటలో మండల అధ్యక్షుడు జంపాల రమేష్ అధ్యక్షతన డీవైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రైల్వేలో కాంట్రాక్ట్ పద్ధతిలో రిటైర్డ్ ఉద్యోగులతో ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూ ఆదాని, అంబానీలకు అప్పజెప్పుతున్నదని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం



మండల కార్యదర్శి మదన్‌చారి మాట్లాడుతూ... యువజన సమస్యలపై, అందరికీ విద్య ఉపాధి లభించే వరకు డీవైఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు.

నిరంతర పోరాటాలు....

హన్మకొండ నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి, ఉద్యోగ, ఉపాది కల్పన కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తామని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. ఆదివారం 49వ డివిజన్ ప్రగతినగర్, 31వ డివిజన్ జ్యోతిరావుపూలే నగర్‌లో డీవైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. నోముల కిషోర్ పాల్గొని మాట్లాడారు. 1980, నవంబర్ 3న పంజాబ్ రాష్ట్రంలో డీవైఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. అప్పట్లో అందరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకై ఏర్పడి నేడు అందరికి విద్య, అందరికి ఉపాధి కల్పించాలని దేశవ్యాప్తంగా పోరాడుతుందన్నారు. నేటికీ అందరికి విద్య, ఉపాధి అవకాశాలు దొరకడం లేదని వాపోయారు. దీనికి పాలకుల నిర్లక్ష్యమే అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించే సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో శివరాత్రి కర్ణకర్, యువన్, శ్రీను, హరీష్, యేసు, పద్మ, ఉమారణి, శ్రావణి, రవి, వినయ్, రిశీత, శివ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'బోనెపల్లి' చేయూత

రూ.26వేలు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి చెందిన తాళ్ల భిక్షపతి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ. 26 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, మత్స్య శాఖ డైరెక్టర్ మోరే నరేష్, నెక్స్ జనరేషన్ యూత్ అధ్యక్షులు మూలగండ్ల సందీప్ రెడ్డి, నాయకులు పోలేపల్లి అశోక్, పిట్టల సంజీవయ్య, కోసరి కట్టయ్య, మోరే రాజయ్య, రమేష్, పైడి, రవి, అభిలాష్, సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.





స్విమ్మింగ్ పోటీల్లో స్న వెస్లాకు పతకాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండల కేంద్రంలోని టిఎస్ఆర్ జెసిలో ఇంటర్ మీడియట్ విద్యార్థి స్న వెస్లా స్విమ్మింగ్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి మూడు మెడల్స్ సాధించిన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హిందూమతి తెలిపారు. తెలంగాణ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 3 వరకు ఎల్బీనగర్ లో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ అండర్ 19 స్విమ్మింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ చూపి 50 మీటర్ల బటర్ ఫ్లై పోటీలలో బంగారు పతకాన్ని సాధించింది. కడార్ల స్న వెస్లాను కళాశాల సిబ్బంది ఆదివారం ఘనంగా సత్కరించారు. స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో బంగారు పతకంతో పాటు 100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో సిల్వర్ మెడల్, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించిందని, నవంబర్ 24 నుంచి గుజరాత్ లో జరగ నున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్విమ్మింగ్ కోచ్ నవీన్ తెలిపారు. స్న వెస్ల జాతీయ స్థాయిలో సైతం ప్రతిభ చూపాలని కళాశాల సిబ్బంది ఆకాంక్షించారు. కడార్ల స్న వెస్లా క్రీడల్లో రాణించడానికి కళాశాల పిడి నాజర్, రేష్మ తదితరులు ప్రోత్సాహం ఎంతో ఉపయోగపడిందని హిందూమతి తెలిపారు.

'వీర భద్రియా' అని పెట్టాలి

నవతెలంగాణ-సుబేదారి

కులం పేరు మార్చి వీర భద్రియా కులం అని పెట్టాలని వీర భద్రియా కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నే సురేందర్ కోరారు. శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో బీసీ కుల గణన కార్యక్రమం జరగింది. వరంగల్ ఉమ్మడి జిల్లాలు హనుమకొండ, వరంగల్, జనగామ, భూపాలపల్లి, ములుగు మహబూబాబాద్ జిల్లాల నుండి జిల్లా నాయకులు, ఉమ్మడి జిల్లాల సంఘాల సభ్యులు పాల్గొని బీసీ ఆఫీసర్ కే నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ కులాల మాదిరిగా ఎంబీసీలకు కూడా రిజర్వేషన్ కేటగిరి ఇవ్వాలని, తద్వారా పిల్లలకు ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ సీట్లలో ప్రభుత్వ ఉద్యోగాలలో స్పెషల్ కోటా లభిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం విషయంలో ప్రత్యేక కోట ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కులం పేరును వీర ముష్టి అని కాకుండా వీర బద్రియ అని నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు


నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థినిలు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ గిరిజన గురుకులంలో చదివే విద్యార్థుల కోసం డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను 40శాతం పెంచినందుకు గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ కోరె జ్యోత్స్న, టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్ సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఎ రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

సాంబయ్య మృతి సీపీఐకి తీరని లోటు

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి

నవతెలంగాణ - ఆత్మకూరు




సీపీఐ మండల కార్యదర్శి అంబి సాంబయ్య మృతి పార్టీకి, పేద ప్రజలకు తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. ఆత్మకూరు మండలం పెద్దాపూర్‌లో సాంబయ్య మృతదేహం పై పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో పేద ప్రజలకు దామెర మండలంలోని ఓగ్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో వందల మందికి ఇండ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించాలని కోరుతూ ఉద్యమించాడని గుర్తు చేశారు. రైతు, కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఉద్యమాల్లోనూ చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ఈ ప్రాంత ప్రజలపై ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు వచ్చే వరకు భూ పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, జిల్లా నాయకులు కట్టపాక రవి, శంకర్ నాయ కోం డ నరసయ్య, మండల నాయకత్వం, ఐలయ్య,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సదస్సు జయప్రదం చేయండి

పర్వతగిరి జేఏసీ నాయకుల పిలుపు

నవతెలంగాణ - పర్వతగిరి



నేడు హసన్ పర్తిలో కెఎల్ఎన్ గార్డెన్‌లో జరిగే మాదిగ ఉపకు లాల ఆత్మీయ సదస్సుకు అధిక సంఖ్యలో మేధావులు, కళాకారులు, కవులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, వివిధ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పర్వతగిరి మండల జేఏసీ మాదిగ ఉప కులాలు పిలుపు నిచ్చాయి. మండలంలోని మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో అన్నారం షరీఫ్, రావూర్, బూరుగుమల్ల, పర్వతగిరి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. చిన్నపాక శ్రీనివాస్, వల్లందాస్ కుమార్, వల్లందాస్ వెంకన్న, నరకుడు రవీందర్. బొట్ల భాస్కర్. జంగిలి బాబు, కొమ్ము వెంకన్న, ఆబర్ల రవి, ఉగ్గు దుర్గయ్య, నకరకంటి రామచందర్, రాపాక శ్రీను, రాపాక వెంకన్న, రాపాక రాజశేఖర్, బొట్ల కిష్టయ్య, జిల్లా ధర్మయ్య, బొట్ల కనకరాజు, తాళ్ల రమేష్, బొమ్మెర రాజు, జీడి ప్రసాద్, వర్షం దుర్గ స్వామి, చిన్నపెల్లి దేవేందర్, బొట్ల వెంకన్న, మాదిగ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

8 పేజీలు.. 75 ప్రశ్నలు ?

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వివరాల సేకరణ

ఈ నెల 6 నుంచి ప్రారంభం

10 రోజులపాటు నిర్వహణ

కుటుంబసభ్యులందరూ ఉండాల్సిన అవసరం లేదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలవ్యాప్తంగా...

మండలంలో మొత్తం గ్రామాలు	-15
వార్డులు	-128
కుటుంబాలు	- 7.212
జనాభా	-25.342
ఎన్యుమరేషన్ బ్లాక్‌లు	-63
సూపర్ వైజర్లు	-8



మరో రెండు రోజుల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రా రంభం కానుంది. ప్రస్తుతం హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియ చేపడుతున్నారు. గత ప్రభుత్వం 2014 ఆగస్టు 19న ఒక్క రోజులో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కుటుంబీకులందరూ తమతమ ప్రాంతాలకు చేరుకోగా పండుగ వాతావరణం కనిపించింది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈ నెల 6 నుంచి ప్రారంభమతుంది. 10 రోజులపాటు కొనసాగనుంది. అయితే, ఈ సర్వేలో కుటుంబ సభ్యులందరూ ఉండాల్సిన అవసరం లేదు. కుటుంబానికి సంబంధిం చిన వారు ఎవరో ఒకరు వివరాలు చెబితే చాలు. ఎన్యుమరేటర్లు నమోదు చేసుకుంటారు. రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాలవారి అభ్యున్నతి కోసం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుప ర్చడానికి తగిన ప్రణాళిక లు రూపొందించనున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఇదే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమంటోంది.

56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలు...

సర్వేను ప్రశ్నావళి రూపంలో నిర్వహిస్తారు. ఇందు కోసం 56 ప్రధాన, మరో 19 అనుబంధ ప్రశ్నలకు (మొత్తం 75) పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో సమాచారం సేకరిస్తారు. పార్ట్-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాల కింద సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, రాజకీయ, వలసల సమాచారం అడుగుతారు. పార్ట్-2 కింద కుటుంబ వివరాలు సేకరిస్తారు.

ఇవి దగ్గర ఉంచుకోండి...

ఆధార్ కార్డు, రైతులైతే ధరణి పాసుపుస్తకం, స్థిరాస్తి, చరాస్తి వివరాలు దగ్గర ఉంచుకుంటే ఎన్యుమరేటర్లకు సర్వే సులువవుతుంది. లేకుంటే అందరి సమయం వృథా అవుతుంది. భూ వివరాలు సేకరించే క్రమంలో ధరణి పట్టాదారు పాసుపుస్తకం నంబర్, భూములు రకం, ఎకరాల సమాచారం చెప్పాల్సి ఉంటుంది. నీటి పారుదల వనరు, కౌలు భూమి సాగు చేస్తున్నట్లయితే సాగు విస్తీర? వివరాలు నమోదు చేస్తారు. విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్ విధానంతో ప్రయోజనం పొందినా. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన పథకాల వివరాలు నమోదు చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూ ఎస్ ధ్రువపత్రాలు పొందారా ? డీనోటిఫై చేయబడిన సంచార/పాక్షిక సంచార తెగకు చెందిన సమా చారాన్ని అవును, కాదు రూపంలో సేకరిస్తారు. ప్రజాప్రతినిధిగా ప్రస్తుతం, పూర్వం ఏ పదవిలో ఉన్నారు. పదవీ కాలం, నామినేటెడ్ వివరాలు నమోదు చేస్తారు. ఈ ప్రశ్నావళి ప్రజాప్రతినిధులుగా పని చేసిన వారికే వర్తిస్తుంది.

ఏమేం తెలుసుకుంటారంటే..

సాధారణ వివరాల కింద కుటుంబ యజమాని, సభ్యుల పేర్లు, సంబంధం, మతం, సామాజికవర్గం, వయసు, మాత భాష, ఆధార్ కార్డు నంబర్ ఇస్తే ఇవ్వొచ్చు), మొబైల్ నంబర్, దివ్యాంగులైతే వైకల్యం, వైవాహిక స్థితి గురించి ఆరా తీస్తారు. విద్య వివరాల కింద పాఠశాలలో చేరిన నాటికి వయసు, విద్యార్హత, ఏ మాధ్యమంలో చదివారు, బడి మానేస్తే వివరాలు చెప్పాల్సి ఉంటుంది. ఇక, ఉద్యోగ, ఉపాధి వివరాలకు సంబంధించి ప్రస్తుతం చేసే పని, వ త్తి, ఉద్యోగ, ఉపాధి సమాచారం, వార్షికాదాయం, ఒకవేళ వ్యాపారులైతే వార్షిక టర్నోవర్ చెప్పాలి. సంప్రదాయ కుల వృత్తులైతే ఆ వృత్తి కొనసాగిస్తున్నారా? వృత్తితో కలిగిన వ్యాధి(ఉంటేనే), ఆదాయ పన్ను చెల్లింపుదారులా? అవును/కాదు, బ్యాంకు ఖాతా ఉంది, లేదు వంటి వివరాలు నమోదు చేసుకుంటారు.

వలసలకు కారణం....

కుటుంబీకుల్లో ఎవరైనా ఇతర దేశాలకు, రాష్ట్రాలకు వలస వెళ్తే ఆ వివరాలను కూడా నమోదు చేస్తారు. వలస వెళ్లడానికి కారణంపై ఆరా తీస్తారు. సర్వేలో కుటుంబీకుల ఫొటోలు తీయరు. ఎలాంటి పత్రాలు తీసుకోరు. అందరూ ఉండాల్సిన అవసరం లేదు. కుటుంబ యజమాని ఉండి, ఆయా వివరాలను చెబితే సరిపోతుంది. ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు.


ఆస్తులు, అప్పులు చెప్పాలి..

గత ఐదేళ్లలో తీసుకున్న రుణాలు, ఎందుకు తీసుకున్నారు, ఎక్కడి నుంచి పొందారు, ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో పాల్గొంటే ఆ వివరాలు తీసుకుంటారు. పశుసంపద సంఖ్య సేకరిస్తారు.. స్థిరాస్తి, చరాస్తి వివరాలతోపాటు రేషన్ కార్డు నంబం (ఉంటే), నివాస గ హ విస్తీర?ం (చద రపు గజాల్లో), నివాస రకం, గదుల సంఖ్య, తాగు నీటి వనరు. విద్యుత్ సదుపాయం, మరుగు దొడ్డి, వంట కోసం వినియోగించే ఇంధనం వివరాలు సేకరిస్తారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
సోమవారం నవంబర్ 04, 2024

కార్తీకమాసం సందర్భంగా కాళేశ్వరంలో పోటెత్తిన సందర్శకులు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా రెండవ రోజు ఆదివారం సందర్శకులు పోటెత్తారు. ఉదయాన్నే త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యంగా మహిళలు ఉసిరిక చెట్టు కింద దీపాలు వెలిగించారు. అభిషేకాలు కుంకు మార్చన, ఇతర పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు తరలొచ్చారు. దీంతో క్యూ లైన్‌లో జనం కిక్కిరిసారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో మారుతి, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



కాళేశ్వరంలో సామూహిక దీపోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

దేవాదాయ ధర్మాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం మహదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అర్చక స్వాములు సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సందర్శకులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం నుండి ప్రత్యేక ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలో ఉదయం పొగమంచు కమ్మేసింది. ఉదయం 8 గంటల వరకు కమ్మేయడంతో రోడ్లపై వెళుతున్న వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. కనుచూపు మేర పొగమంచు కమ్మేయడంతో ప్రజలకు ఏమీ కనిపించలేదు. వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది.

నేడు కాటన్ మిల్ ప్రారంభోత్సవం

హాజరు కానున్న ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రం శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాల మురుగన్ కాటన్ ఇండస్ట్రీస్‌ను నేడు(సోమవారం) ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు(జీఎస్సార్) ప్రారంభం చేయనున్నట్లు కాటన్ మిల్ యజమాన్యం ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి రైతులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ బాలమురుగన్ కాటన్‌మిల్ ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని రంగాపురం, ఇస్సిపేట, మొగుళ్లపల్లి, ముల్కలపల్లి, కొర్కిశాల, మొట్లపల్లి, మెట్టుపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయిస్తే గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి గరిష్ట మద్దతు ధర పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 ఇస్తుందని తెలిపారు. క్వింటాలు సన్న ధాన్యానికి అదనంగా రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ధాన్యం విక్రయాల్లో రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా సాగే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాలల్లో చిట్యాల మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి,తహశీల్దార్ సునీత, ఎంపిడిఓ హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు,చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, జిల్లా నాయకులు తక్కళ్ళపల్లి రాజు, పున్నం చందర్‌రావ్, ఏఎంసీ డైరెక్టర్లు మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, ఏఓ, ఏఈఓలు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఆత్మబంధు ఫౌండేషన్ కార్యాలయం ఏర్పాటు

వ్యవస్థాపకులు గాజర్ల అశోక్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల అశోక్ (ఐతు) హన్మకొండలోని గ్రీన్ స్కర్వ్ ప్లాజాలో ఆత్మబంధు ఫౌండేషన్ ప్రారంభ వేడుకను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలువురు ప్రముఖుల చేత ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంస్థ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. ఆత్మబంధు ఫౌండేషన్ ప్రధాన లక్ష్యాలు విద్య, ఆరోగ్యం. మహిళా సాధికారత. పర్యావరణ పరిరక్షణ, యువతకు ఉపాధి అంశాల పై ఫౌండేషన్ స్థాపించినట్టు చెప్పారు. ఆధునిక కాలంలో యువతకు మార్గదర్శకులుగా ఆత్మబంధు సంస్థ ఆదర్శంగా పనిచేస్తూ అందరి మన్నలను పొందాలని, వెలిశాల గ్రామ ప్రజల ఆత్మీయ మిత్రులు అభ్యుదయవాది గాజర్ల అశోక్ స్థాపించిన ఆత్మబంధు ఫౌండేషన్ ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధించాలని గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రి నుంచే ఉద్యమాలు..

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఉద్యమాలు ప్రభుత్వ ఆస్పత్రి నుంచే మొదలవుతాయని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్‌లో కాటారం మండలం దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత బాధిత మహిళను పరామర్శించారు. అధైర్య పొడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఘటనపై జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి ప్రజలకు సరైన వైద్యం అందించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో పుట్ట మధు మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం(మంథని నియోజకవర్గం)లోని దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత అభిలాష్ దంపతులు సోమవారం డెలివరీ కోసం కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక హాస్పటల్‌కు డెలివరీ కోసం వచ్చారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ మౌనిక సాధారణ ప్రసూతి కోసం ప్రయత్నం చేస్తామని సోమవారం నొప్పులు రావడం కోసం ఇంజక్షన్ ఇచ్చి బుధవారం వరకు మూడు రోజులు లేబర్ రూమ్‌లో ఉంచి కాలయాపన చేసినట్టు తెలిపారు. ఎవరు పట్టించుకోకుండా ఉన్నారని, సాధారణ డెలివరీ కోసం హరిత తీవ్రమైన నొప్పితో శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుందని డాక్టర్లకు తెలియజేయడంతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్‌కు వచ్చారని అన్నారు. వంద పడకల హాస్పిటల్ లో డాక్టర్లు ఆపరేషన్ చేసి శిశువు మరణించిందని తెలిపారని, హరితకు సరైన వైద్యం అందించక శిశువు మరణానికి కారణమైన డాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రభుత్వ ఉద్యోగులకు అధికారులకు కాంగ్రెస్ కండువాలు వేసి తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. కలెక్టర్ తక్షణమే స్పందించి బాధ్యులను శాఖ పరమైన చర్యలు తీసుకొని కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా ఉద్యమాలు ప్రభుత్వ హాస్పటల్లో ప్రారంభం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోడు శ్రీనివాస్, ఊర వెంకటేశ్వరరావు, మందాల లక్ష్మారెడ్డి, పంతకాని సడువలి, నరివెద్ది శ్రీను, జక్కు శ్రావణ్, వంగాల రాజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



రూ.లక్ష ఆర్థికసాయం : మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి డికాంపెన్సటేడ్ లివర్ డిసీజ్‌తో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆదివారం రాత్రి హాస్పిటల్‌కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మహాలక్ష్మి చికిత్సకు సంబంధించిన వివరాలను హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి లివర్ ట్రాన్స్‌ప్లాంట్‌కు దాదాపు రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆస్పత్రి వైద్యులు తెలుపగా తక్షణ ఆర్థిక సహాయం కింద తల్లిదండ్రులకు లక్ష రూపాయలు మంత్రి కొండ సురేఖ అందజేశారు. మహాలక్ష్మి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

ఫైడ్ బాన్ ఇండ్లని టార్గెట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

నవతెలంగాణ-గణపురం





గణపురం మండల కేంద్రంలో వరస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఫైడ్ బాన్ ఇండ్లనే టార్గెట్ చేస్తూ గత మూడు రోజులుగా ఇంటికి తాళాలు వేసిన ఇండ్ల తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులను ఎత్తుకెళుతున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన టీచర్స్ కాలనీలోని షేక్ గౌస్ ఇంటి తాళాలు శనివారం రాత్రి పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. షేక్ గౌస్ వ్యాపార నిమిత్తం ఆంధ్రకు వెళ్ళాడు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై రేఖ అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా వరస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మూడు రోజులుగా షేక్ సలీం, చోటుమియా, షాబుద్దీన్ ఈ మూడు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. ఈ ముగ్గురు ఇంటికి తాళాలు వేసి ఆంధ్రాకు వెళ్లిన వారే కావడం విశేషం. కాగా ఈరోజు జరిగిన షేక్ గౌస్ కూడా తాళాలు వేసి వెళ్ళిపోయాడు. ఫైడ్ బాన్ కులానికి చెందిన వారు ఇంటికి తాళాలు వేసి వలస వెళ్లిన వారి ఇండ్లని టార్గెట్ చేసి తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు.

శ్రీమిత్ర పౌండేషన్ ప్రచార కార్యదర్శిగా రాజ్‌కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు



శ్రీమిత్ర పౌండేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 320) భూపాలపల్లి జిల్లా ప్రచార కార్యదర్శిగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన గుగ్గిళ్ల రాజ్‌కుమార్ నియామకమయ్యారు. ఆదివారం నియామక పత్రాన్ని అందజే సినట్టు శ్రీమిత్ర పౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎ న్నికైన రాజ్ కుమార్ మాట్లాడారు ఆపదలో ఉన్నవారికి, విద్య,వైద్యం, సంక్షేమ అభివృద్ధికి,సాంస్కృతిక పురోగతికి చైర్మన్ ఆదేశాల మేరకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు.

శ్రీమిత్ర ఫౌండేషన్ టేకుమట్ల మండల కన్వీనర్‌గా నాగరాజు

నవతెలంగాణ-టేకుమట్ల



నిరుపేదలకు విద్య, వైద్యం, సంక్షేమం లో సేవ చేయడమే లక్ష్యంగా ఏర్పడిన శ్రీ మిత్ర ఫౌండేషన్ టేకుమట్ల మండల కన్వీనర్‌గా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన తిప్పనవేన నాగరాజును నియమించినట్లు ఫౌం డేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ఒక ప్రకనటలో తెలిపారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన చైర్మన్ రమేష్‌కు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా క్యాతం మహేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా మహేందర్ ఎన్నికైనట్లు బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనీ సంజయ్ కు మార్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా క్యాతం మహేందర్, కో కన్వీనర్లుగా సామల హరీష్, చెన్నవేణి అనిల్ కుమార్, బండి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందతరేగా నూతన అధ్యక్షుడు క్యాతం మహేందర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీల చట్టబద్ధత రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇప్పకాయల సాగర్,శంకర్, అశోక్, విజయ్, తిరుపతి, నవీన్, సాంబరాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం.. మండలం లోని గోపాలపురం గ్రామానికి చెందిన నాంపల్లి తిరుపతి(30) వ్యాపారి ఈనెల 1న తన భర్త ఇంటికి తాగి వచ్చి తన అన్నయ్య వివాహానికి తన భర్తకి బట్టలు, పైసలు పెట్టలేదని మీ ఇంటికి వెళ్లి పట్టుకురమ్మని అతని భార్య సరళ చెప్పింది. 2/11/2025న సరళ అమ్మానాన్న ఊరు అప్పయ్యపల్లికి వెళ్ళింది. ఈ క్రమంలో శనివారం రాత్రి తిరుపతి మనోవేదనకు గురై ఇంట్లో చీరతో ఉరివేసుకొని మృతిచెందినట్టు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.

ఎమ్మెల్యే జీఎస్సార్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-రేగొండ



రేగొండ మండలంలోని మడతపల్లి గ్రామానికి చెందిన సిరిపురపు బిక్షపతి కుమారుని వివాహ వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని ఎస్ ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామంలో బొళ్ల సుధాకర్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయనవెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు సూరం వీరేందర్, పున్నం రవి, మేకల బిక్షపతి, పట్టెం శంకర్, సూదనబోయిన ఓం ప్రకాష్, లెంకలపల్లి రవి, పోనుగోటి బ్రహ్మం, పాతపల్లి సంతోష్, ఒడ్డాల రాజు, నడిపెల్లి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో మురహరి కృష్ణ, కోమల దంపతుల కుమార్తె శ్యామల-శ్రీకాంత్ వివాహం ఆదివారం జరిగింది. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఆకునూరి తిరుపతి, మారం లింగ రెడ్డి, ఉద్దమారి మహేష్, నల్లబెల్లి రవీందర్, పెరికారి నర్సింహారావు, అన్నా రెడ్డి, కొండ్ర ఓదెలు, పెద్దంపల్లి సారయ్య, బినావేని శంకర్, సంతోష్ రెడ్డి, మహమ్మద్ అక్రమ్, మేకల రాజు, జంగాపల్లి సారయ్య,దేవేందర్ పటేల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నూనె క్యాన్లు, దాన బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో కార్తీకమాసో త్సవాలను పురస్కరించుకొని ఆదివారం హనుమకొండకు చెందిన జయకృష్ణ హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ జగదీష్ బాబు, సౌమ్య బండారి లింగమూర్తి అన్నపూర్ణ, బండారి విజయ్‌కుమార్ శ్రీదేవి సాయి దర్శిని కృష్ణ, తేజస్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్‌లతో పాటు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నాగరాజు వారిని ఘనంగా సన్మానించగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

బహుజనుల రాజ్యాధికారం విశారదన్ మహారాజ్ తోనే సాధ్యం : డీఎస్‌పీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బహుజనుల రాజ్యాధికారం డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు విషారదన్ మహారాజ్ తోనే సాధ్యమని బీఎస్‌పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ అన్నారు. ఆదివారం డీఎస్పీ కార్యకర్తల మహా సమ్మే ళనం(మొదటి ప్లీనరీ) హైదరాబాద్ ఆదిభట్లలో జరిగే సభ కార్యక్రమాన్ని విజ యవంతం చేయడానికి భూపాలపల్లి జిల్లా నుండి నాయకులు బస్సులో బయలుదేరారు. ఈ సందర్భంగా కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ... 90శాతం బీసీ, ఎస్సీ,ఎస్టీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, సొంతింటి కల నెరవేరాలంటే బీఎస్పీతోనే సాధ్యమని అన్నారు. భారత రాజ్యాంగం అ మలులోకి వచ్చి 75 సంవత్సరాలైనా నేటకీ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో ప్రజలం దరిని మభ్య పెడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో సమానత్వం కోసం పోరాడే ఏకైక పార్టీ డీఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిట్యాల శ్రీనివాస్,పుల్ల అశోక్, నాగరాజు, రాజు, శ్యామ్,రాకేష్ నేరెళ్ల రమేష , గుండ్ల ఓంకార్, రవీందర్,శ్యామ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ -గణపురం



బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఒక శుభకార్యానికి హాజరై ఆయన మాట్లాడారు. కార్యకర్తలు అధైర్య పడద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏ పని ఉన్న నేరుగా తన వద్దకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతే కరా?కర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, ఓదాకర్ మాజీ ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్, ఈర్ల సారయ్య, గంధం ఓదాకార్, చాడ కిష్టస్వామి, కాళ్ల రంగయ్య సుదర్శన్, విజేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పాప మృతి కారకులను కఠినంగా శిక్షించాలి

డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ గడ్డం కవిత

నవతెలంగాణ-గణపురం/భూపాలపల్లి టౌన్




ముక్కు పచ్చలారని శిశువు మృతికి కారకులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ గడ్డం కవిత డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంతాలపల్లి గ్రామానికి చెందిన హరితకు జన్మించిన పాప మృతికి కారకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితురాలు ఎంత చెప్పినా వినకుండా తన సపోర్ట్ చేయ లేను అని చెప్పినా నార్మల్ డెలివరీ చేస్తామంటూ హింసాత్మక ప్రయత్నాలు చేశారన్నారు. వేరే హాస్పటల్‌కు రేఫర్ చేయకుండా నిర్లక్ష్యం చేసిన డాక్టర్ ను తక్షణమే సస్పెండ్ చేసి హరిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి మూడు రోజులు అవుతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మావోయిస్టులకు తప్పుడు సమాచారం...

మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల ప్రజలకు తమను దూరం చేయాలనే ఉద్దేశ్యంతోనే కొందరు కావా లనే తమపై మావోయిస్టులకు తప్పుడు ఇచ్చా రని, ఇలాంటిది సరికాదని మండల మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు మావోయిస్టుల ప్రకటనను ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వాస్తవాలు లేవన్నారు. దళిత బంధు లబ్ధి దారుల వద్ద డబ్బులు వసూళ్లకు పాల్పడినట్లు ప్రకటించడంలో వాస్తవం లేదన్నారు. మండలంలో తమ కుటుంబం గత 30సంవత్సరాల నుండి ప్రత్యక్ష రాజకీయాలలో ఉంటూ మూడు పర్యాయాలు మల్లారం సర్పంచ్ గా తాను,తన సతీమణి ఒక దఫాగా మండల జడ్పీటీసీగా, అలాగే పలుమార్లు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీచేసినట్లుగా తెలిపారు. కానీ ఏనాడూ అవినీతికి పాల్పడలేదన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రజా సేవ చేస్తున్న నేపథ్యంలో రాజకీయంగా కొందరు ప్రత్యార్థులు చేసిన అపవాదును నమ్మి, మావోలు నిజానిర్ధారణ చేయకుండా హెచ్చరిక చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా మావోలు పునరా లోచించాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ పోరాటాల ఫలితమే...

మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు : కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-మహదేవపూర్



ఎస్ఎఫ్ఐ కొన్ని నెలలుగా చేసిన పోరాటాల ఫలితమే విద్యార్థులకు మెస్,కాస్మాటిక్ చార్జీల పెంపు అని స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చార్జీలు పెంచాలని కోరుతూ అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టామన్నారు. ఫలితంగా ప్రభుత్వం స్పందించి మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచడాన్ని సాధనంగా ఆహ్వానిస్తు న్నామని అన్నారు. అలాగే పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

6వ తేదీన ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

ఈనెల 6వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్టు ఫౌండేషన్ చైర్మన్ మారుతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి ఆపరేషన్ కోసం కరీంనగర్ కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి అవసరమున్న వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామని, బస్సు సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారు 9391075767లో సంప్రదించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం నవంబర్ 04, 2024
www.navatelangana.com



క్రీడలను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుంది

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
క్రీడాకారునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-జఫర్‌గఢ్

క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని, అందుకే కరాటే క్రీడాకారునికి ఆర్థికసాయం అందజేసినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు పేర్కొన్నారు. ఆదివారం హనుమకొండలోని కడియం శ్రీహరి క్యాంప్ ఆఫీసులో కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్‌కు ఎంపికైన క్రీడాకారునికి మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన కరాటే క్రీడాకారుడు సార్థక్ కుమార్ ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించి చేయూతనిచ్చారు. ఈ నెల 6వ తేదీన గోవాలో జరగనున్న అంతర్జాతీయ వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి పరిస్థితి తెలుసుకున్న వారు ఆర్థిక సాయం అందజేశామన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సార్థక్‌కుమార్‌ను వారు ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో ఓబులాపురం మాజీ సర్పంచ్ నీరజారెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులు రవీంద్ర నాయక్ సవాల్‌కి జవాబ్ చెప్పాలి



నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

కేంద్ర మంత్రులుగా ఉన్న బీజేపీ నాయకులు సరైన సమాధానం చెప్పాలని లేదా రాజీనామా చేయాలని కాంగ్రెస్ మాజీ ఎంపీ రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా లక్షలాది కోట్లు దోచుకొని తెలంగాణను అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్ కుటుంబానికి తెలంగాణా ఏటీఎం అని కేంద్ర, రాష్ట్ర బీజేపీ నాయకులు, ప్రధానమంత్రితో సహా కేసీఆర్ కుటుంబంపై చర్యలుంటాయని, బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం బీజేపీ వారి చేతగాని తనానికి నిదర్శనమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన ఆర్థిక అవినీతి, విధ్వంసంపై చర్యలు తీసుకోవాలన్నారు. పది సంవత్సరాలు కళ్ళు చెవులు లేని కబోదుల మాదిరి బీజేపీ నాయకులు, చర్యలెందుకు తీసుకోలేదని, కేసీఆర్ కుటుబంపై ఉచ్చు ఎందుకు బిగించలేదో సమాధానం చెప్పాలన్నారు. లేదంటే బీజేపీ నాయకులు కేసీఆర్ చేసిన అవినీతిలో భాగస్వాములేనని భావించాల్సి వస్తుందన్నారు. క్రితంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న ప్రస్తుత బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేసిన ఘనకార్యాలకు కేంద్ర క్యాబినెట్ హోదా ప్రమోషన్ పొందిన కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన ఫోన్ ట్యాపింగ్, దేశ భద్రత, విద్రోహ శక్తులకు సంబంధించిన డాక్యుమెంట్ల తస్కరణ జరిగినను చర్యలు ఎందుకు తీసుకోలేదన్నారు. దేశంలో ఏ మూలకు దేశ వ్యతిరేక, విధ్వంస కార్యక్రమాలు జరిగినను దాని మూలాలు హైదరాబాద్‌లోనే అన్నది నిజంకాదా ఐతే మీరు హోంమంత్రిగా ఉన్నప్పుడు సెంట్రల్ ఇంటెలిజెన్స్, కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థలైన ఐబీ, సీబీఐలు ఏంచేశాయో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీని గ్రామ గ్రామాన, వాడ వాడలా వ్యాపింపజేసి పటిష్టం చేస్తున్న సందర్భంలో అప్పటి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రస్తుత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయిన బండిని అకారణగా తొలిగించి, బండి సంజయ్ స్థానంలో కిషన్‌రెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షుడిని చేసింది నిజం కాదా అన్నారు. బండి సంజయ్ జవాబు చెప్పగలరా కేంద్ర మంత్రి వర్యా? కేంద్ర ప్రభుత్వం పరిధిలో నున్న ఈడి, సీబీఐ ఇతర కేంద్ర నిఘా సంస్థల ద్వారా అనేక విపక్ష రాష్ట్రాలలో దర్యాప్తులు చేస్తున్న బీజేపీ పెద్దలు, గత పది సంవత్సరాలలో తెలంగాణ యందు జరిగిన వివిధ రకాలైన లిక్కర్, డ్రగ్, ల్యాండ్, ష్యాండ్, గ్రైనైట్ నిధుల కేటాయింపు, దారి మళ్లింపు కుంభకోణాలపై కాగ్ సంస్థ ఇచ్చిన అనేక రిపోర్టులపై చర్యలు తీసుకోవాలని, ప్రధాన మంత్రి, కేంద్ర హోంమంత్రి సంబంధిత కేంద్ర సంస్థలపై ఒత్తిడిచేసే దమ్ము ధైర్యం లేని దద్దమ్మ బీజేపీ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై సన్నాయి నొక్కులు నొక్కడం సిగ్గుచేటన్నారు. బీజేపీకి ఎంపీ ఎన్నికల్లో ఓట్లు రాబట్టడానికి కేసీఆర్‌ను బెదిరించడం ఓట్ల అవసరం తీరాకా వదిలేయడం బీజేపీ పార్టీ ద్వందనీతికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్ బనుక శివరాజ్ యాదవ్, ఇందిర, రాష్ట్ర సెల్ జాయింట్ కన్వీనర్ మిద్దెపాక సిద్దులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడికే క్రిష్ణా స్వామి, మోటే శ్రీనివాస్, జనగామ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దాసరి క్రాంతి, అర్షద్ రహమాన్, యూత్ నాయకులు బత్తిని నిఖిల్, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

11 న సీపీఐ(ఎం) పట్టణ మహాసభను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు లలిత



నవతెలంగాణ-జనగామ

ఈనెల 11వ తేదీన జనగామ పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించు సీపీఐ(ఎం) పట్టణ మహాసభను జయప్రదం చేయాలని ఆపార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు పల్లెర్ల లలిత కోరారు. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో లలిత పాల్గొని మాట్లాడారు. పట్టణంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రధానంగా పట్టణంలో ప్రజల ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య, కోతులు, కుక్కల బెడదతో పాటు సీసీ రోడ్లు లేక ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు. ఈమహాసభలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యరూపాన్ని రూపొందించేందుకు ఈమహాసభ ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పందిళ్ళ కళ్యాణి, శాఖ కార్యదర్శులు ఎండి గౌసియా తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి-సుజాత దంపతుల కుమార్తె డాక్టర్ నికితారెడ్డి, డాక్టర్ అవినాష్ రెడ్డి వివాహ వేడుకలు ఆదివారం హనుమకొండ జిల్లా మడికొండ గ్రామ శివారులో గల సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి



సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ హాస్పిటల్ ఆవరణలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎంసీహెచ్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శ్రమదోపిడికి గురవుతున్నారని, వారికి పని భారం పెరిగిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇచ్చే అరకొర వేతనాలను సైతం రెగ్యులర్ గా ఇవ్వడం లేదని, ఆరు నెలలుగా మెడికల్ కాలేజీ సిబ్బందికి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎంసీహెచ్ హాస్పిటల్‌లో రెండు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్లు రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలను పోషించుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే నేరుగా వేతనాలను చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ. 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులంతా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక..

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఎంసీహెచ్ హాస్పటల్ మెడికల్ కాలేజ్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు సంయుక్తంగా నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా రాపర్తి రాజు, అధ్యక్షులుగా ఎం.రామ్‌దయాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ.రేష్మ, ఉపాధ్యక్షులుగా రఘు, జి.అజయ్, సహాయ కార్యదర్శులుగా రూతు సునీత, కోశాధికారిగా స్వామి, కమిటీ సభ్యులుగా కె.రాజు, ఎం.భారతి, ఎం.ప్రశాంత్, ఎల్.ఖుషి, గోపాలకృష్ణ, కవిత, రాజు ఎ.స్వప్న, ఉప్పలయ్య, వి.ఎల్లమ్మ, అంజి, బి.భారతి, బాలరాజ్, కె.కరుణాకర్, సుస్మిత, స్వాతి, స్వరూప, కుమారస్వామి, కె.సిద్దులు, బాలస్వామి, సువర్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఝాన్సీరెడ్డిని పరామర్శించిన సీఎం పీసీసీ చీఫ్

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అక్టోబర్ 3న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓషాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్ లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీ రెడ్డిని ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డిలు ఝాన్సీ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఝాన్సీరెడ్డిని పరామర్శించేందుకు బంజారాహిల్స్ లో గల తన స్వగృహానికి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డిలను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

చాయ్ బిస్కెట్ హోటల్‌ను ప్రారంభించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ- జనగామ

నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మనగర్ (మూడవ విడత ఇందిరమ్మ) కాలనీవాసులు వెంగళదాసు కుమారస్వామి-ఆదిలక్ష్మిల కుమారుడు సోను ప్రకాష్ (బీటెక్) సూర్యాపేట రోడ్డుకు కలెక్టర్ ఆఫీస్ పక్కన (పాత ఏసీరెడ్డి నగర్) చాయ్ బిస్కెట్ హోటల్‌ను ప్రారంభించారు. వారి ఆహ్వానం మేరకు సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, డీవైఎఫ్ఐ నాయకులు కనకా చారి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీరా సురేష్ నాయక్, ట్రాన్స్ జెండర్ జిల్లా నాయకురాలు ఓరుగంటి ఉషలు సందర్శించి వారి వ్యాపారం దినదినం అభివృద్ధి చెంది వృద్ధిలోకి రావాలని కోరారు.ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేక చిరు వ్యాపారాల వైపు ఉపాధి కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నార, వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వారి వ్యాపార వాణిజ్యాలకు ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందించి మరింత ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.

రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే చర్యలు

పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే చర్యలు తప్పవని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పాలకుర్తిలో రోడ్లపై రైతులు ధాన్యాన్ని ఆరబోయడంతో రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతాయని, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రోడ్లపై ధాన్యం రాశులతోపాటు ఆరబోయడం వల్ల గతంలో అనేకమంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోయాయని, గాయాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధాన్యం రాశుల వల్ల, ఆరబోయడం వల్ల ప్రమాదాలు జరిగితే రైతుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ధాన్యాన్ని రోడ్లపై కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, ఇతర స్థలాల్లో, వ్యవసాయ బావుల వద్ద ఆరబోసుకుని వాహనదారులకు సహకరించాలని సూచించారు, రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయకుండా పాలకుర్తి సర్కిల్ పరిధిలో పోలీసులతో రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

నవతెలంగాణ-జనగామ

అర్హులైన నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జనగామ మండలం అడవికేశవాపూర్ గ్రామ సీపీఐ(ఎం) పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ధర్మభిక్షం పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రజా సమస్యకు పరిష్కారం చూపడంలో విఫలమైందని విమర్శించారు. గ్రామంలో ఇండ్లు లేని పేదలు అద్దె కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న వారికి మాత్రమే ఇల్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సరైంది కాదన్నారు. గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్నా లేకపోయినా అర్హులకు అందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలం ఉండి కేవలం గ్రామ పంచాయితీ పన్ను రశీదు మాత్రమే ఉంటుంది. స్థలంకి ఎలాంటి కాగితాలు ఉండవన్నారు. అలాంటి వారికి అవకాశం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఇండ్లు లేని పేదలకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ సభ ఏర్పాటు చేసి, గ్రామంలో పర్యటన చేసి లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ నాయకులు లబ్దిదారుల జాబితా సిద్ధంగా ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అదే విధంగా ఇల్లు లేని వారికి ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా లబ్ది చేకూరకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) గ్రామ పార్టీ నాయకులు ఉత్కూరి సారయ్య , గూడూరు కరుణాకర్, గానుగుపడ్ గ్రామ నాయకులు కన్నెబోయిన బాలరాజు, పోత్కనురి చారి, శివరాజ్, సారయ్య, అజ్మీరా సురేష్, ఒద్యా తదితరులు పాల్గొన్నారు.

రాఘవరెడ్డిని కలిసిన మాజీ జడ్పీటీసీ గుడి



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా సుజాత-రాఘవరెడ్డి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా శనివారం రాత్రి టేకులగూడెం వ్యవసాయ క్షేత్రంలో లింగాలఘనపురం మండల మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, జనగామ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు(శివ), కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుశిగంపల ఆంజనేయులు, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, మండల యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి దామెర నవీన్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎండీ.అస్లాంలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జంగా రాఘవరెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన పోరెడ్డి మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా సుజాత-రాఘవరెడ్డి దంపతుల కుమార్తె వివాహానికి లింగాల గణపురం మండల కాంటెస్ట్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి హాజరై నూతన వధూవరులు డాక్టర్ నికితారెడ్డి-డాక్టర్ అవినాష్‌రెడ్డిలను ఆశీర్వదించారు.



రైతు క్షేమంగా ఉండాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్‌యాదవ్
వ్యవసాయ మార్కెట్‌లో పాలకమండలి పూజలు



నవతెలంగాణ-జనగామ

దీపావళి ముహూర్తం సందర్భంగా ఆదివారం జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటిసారి దీపావళి పూజలను మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతు క్షేమంగా ఉండాలన్నారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రైతు చల్లాగా ఉంటేనే దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. ఆదిశగా రైతు ప్రయోజనం కోసం రాష్ట్రంలో రేవంత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను చేపడుతున్నారన్నారు. జనగామ మార్కెట్‌కు వచ్చే ప్రతి రైతుకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రైతు తెచ్చే ప్రతి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈపూజా కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌తోపాటు వైస్ చైర్మన్ కొల్లూరు నరసింహులు, పాలకవర్గ సభ్యులు బొట్ల నర్సింగరావు, నీల మోహన్, నాగబండి రవీందర్, వనపర్తి శ్రీనివాస్, భాష్మియా, బుట్ రెడ్డిశ్రీలత, నామాల శ్రీనివాస్, బండ కుమార్, కొండల్ రెడ్డి, రైస్ మిల్లర్లు, పత్తి మిల్లర్లు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, పర్యవేక్షకులు, ఖరీదు దారులు, అర్థిదారులు, దడువాయి హమాలీలు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చాలి

ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ -హనుమకొండచౌరస్తా

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సామాన్య ప్రజలు తెగించి కొట్లాడేటట్లు ఉద్యమకారులు పోరాటం చేశారని, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, సబ్బండ వర్గాల వారు వీరోచిత పోరాటం చేశారని అలాంటి ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం మేలు చేయాల్సిన అవసరం ఉందనిఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రం పబ్లిక్ గార్డెన్ లో జరిగిన ఉద్యమకారుల గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఆకాంక్షల కోసం ఉద్యమకారులు మరో పోరాటం చేయాలని, ఎలాంటి అభివృద్ధి జరుగాలో ఉద్యమ శక్తులు ప్రభుత్వానికి సూచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను ఉద్యమంలో పాల్గొన్న వారే రాయాలని, లేదంటే ఉద్యమంలో లేని వారు ఉద్యమ చరిత్రను తప్పుగా రాసే ప్రమాదముందని, ఉద్యమకారులు ఐక్యంగా ముందుకు సాగితే వారి హక్కులు సులభంగా సాధించుకోవచ్చని, తెలంగాణ వనరులు తెలంగాణకు దక్కాలనే నినాదంతో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులు అంబటి శ్రీనివాస్, సాయిని నరేందర్, సోమ రామమూర్తి, కొండ్ర నర్సింగరావు, జైసింగ్ రాథోడ్, సొమిడి అంజన్ రావు, అనిక్ సిద్ధికి, డాక్టర్ జిలుకర శ్రీనివాస్ లు మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించడానికి స్వతంత్ర కమిటీని వేయాలని, ఉద్యమంలో నష్టపోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, స్థానిక సంస్థల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులను నియమించాలన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ కళాకారులు బుల్లెట్ వెంకన్న, గద్దం శరత్, ఇమానియల్, అశోక్, చంద్రకళ, గద్దర్ సాంబన్న, శివ, సునీల్, పూలక్కలు పాల్గొనగా వివిధ సంఘాల నాయకులు ఐతం నగేష్, రవీందర్, నయీం, అఫ్జద్ బేగ్, రాఘవేంద్రరావు, వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
మహబూబాబాద్
సోమవారం నవంబర్ 04, 2024
www.navatelangana.com

5న గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్‌నాయక్



నవతెలంగాణ-కురవి

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుగులోత్ ధర్మా ప్రథమ వర్థంతి సందర్భంగా నవంబర్ 5న ఖమ్మంలో రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. కురవి మండలంలో అన్ని తండాలలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో సభలు సమావేశాలు నిర్వహించారు అనంతరం జరిగిన కార్యక్రమాలలో కిషన్ మాట్లాడుతూ ఖమ్మంలో జరుగు సమ్మేళనం జయప్రదం చేయాలన్నారు. ధర్మానాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఅన్ని గ్రామాలు తండాలు తిరుగుతూ, గిరిజన హక్కుల కోసం పాదయాత్ర నిర్వహించారని, ఈ ఫలితంగానే తండాలకు గ్రామపంచాయతీ ఏర్పాటు చేశారన్నారు. భవిష్యత్తులో ధర్మానాయక్ స్ఫూర్తితో గిరిజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, మండల అధ్యక్షులు బానోతు దేవా నాయక్, ధరావత్ తిరుపతినాయక్, శ్రీరామ్‌నాయక్, రమేష్‌నాయక్, సీతారాం నాయక్, రాజునాయక్, అచ్చమ్మ, కవిత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్రీడలు స్నేమాభావాన్ని పెంపొందిస్తాయి..

అదనపు జిల్లా జడ్జీ మారగాని శ్రీనివాస్..



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయని సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. కేసముద్రం స్టేషన్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ 68వ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్, సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న పోటీలలో భాగంగా ఆదివారం ఆయా పాఠశాలల్లో నిర్వహించిన బాస్కెట్ బాల్ పోటీలకు సత్తుపల్లి అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఏడీజే శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఎంతోమంది విద్యార్థులు క్రీడలలో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వహకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, బండారు నరేందర్, రావుల మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు, ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్‌తో పాటు పలువురు యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

సేవా లాల్ సేన మండల అధ్యక్షులుగా వినోద్ నియామకం



నవతెలంగాణ-గార్ల:

సేవా లాల్ సేన మండల నూతన అధ్యక్షులు గా మండలంలోని తిర్లాపురం గ్రామానికి చెందిన పాల్తియా వినోద్‌ను నియమించి, నియామక పత్రాన్ని వినోద్‌కు అందజేసి నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోత్ చిట్టి బాబు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సేవాలాల్ సేన అధ్వర్యంలో త్వరలో జరగనున్న మొదటి విడత రగ్ జోల్ ప్రజా యాత్ర సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీల్లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేసి,10 శాతం గిరిజన రిజర్వేషన్ల పెంపు జీవో నెంబర్ 33కు చట్టబద్ధత కల్పించాలని, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లుగా చేసిన ప్రజాప్రతినిధులకు నెలకు రూ.పదివేల పెన్షన్ ఇవ్వాలనే తదితర డిమాండ్లతోపాటు, ఎన్నికలలో పాలకులు గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేయాలనే డిమాండ్‌లతో జరుగుతున్న ఈయాత్ర మండలానికి వస్తున్న నేపథ్యంలో గిరిజన ప్రజలు సంసిద్ధంగా ఉండి యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశం లో జిల్లా ధర్మ జాగరణ సేన అధ్యక్షుడు మూడ్ పద్తియానాయక్, జిల్లా రైతు సేన అధ్యక్షుడు మూడ్ సురేష్‌నాయక్, ఉద్యోగ సేన జిల్లా అధ్యక్షుడు మూడ్ చిరంజీవినాయక్, మండల నాయకులు భూక్య భద్రు, ప్రసాద్, రాజు, ప్రశాంత్, బి.చంటి తదితరులు పాల్గొన్నారు.

6న దీక్ష ను జయప్రదం చేయాలి: సీఐటీయూ

నవతెలంగాణ-గార్ల:

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు నాలుగైదునెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా వేతనాలు చెల్లించాలని, 51 జీవోను సవరించి, 60వ జీవో ప్రకారంగా ప్రతి కార్మికుడికి రూ.26 వేల వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా కల్పించాలని, కార్మికులందరిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తదితర డిమాండ్‌ల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగే దీక్ష లో కార్మికులు అందరూ పాల్గొనాలని కోరారు.

నూతన ఉద్యోగులకు సన్మానం..



నవతెలంగాణ-నెల్లికుదురు

బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదిగి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నూతన ఉద్యోగులకు షీల్డ్‌లు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు, మోటివేటర్ టి శ్రీహరి, ఖాసీం, ఎన్‌జీఎఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్, తాళ్ల మహిపాల్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో అభినందన సభను న్యూ జనరేషన్ ఆఫ్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో డీఎస్సీ-2024 లో ఈగ్రామం నుండి నలుగురికి ఉపాధ్యాయ వృత్తి వచ్చిందని, వివిధ శాఖలలో మరో రెండు ఉద్యోగాలు రావడంతో వారికి మెమెంటోలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించామన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని న్యూ జనరేషన్ ఫౌండేషన్ ఏర్పడినప్పటి నుండి విద్యార్థుల విద్యాభివద్ధి కోసం ఎన్నో అవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం ఎన్‌జీఎఫ్ సంస్థకు గ్రామస్తులు అభినందనలు తెలిపారన్నారు. అనంతరం ఎస్సై రమేష్ బాబును, మోటివేటర్‌ను శాలువతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్‌జీఎఫ్ సభ్యులు బొల్లు అశోక్, తల్లా ప్రభాకర్‌రెడ్డి, అజీమ్, ప్రవీణ్, చిర్రా వెంకన్న, రమేష్, ఉపేందర్, సుమన్, జల సోమయ్య, సన్మాన గ్రహీతలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకై పాటుపడదాం

నవతెలంగాణ-కొత్తగూడ

పేదల రాజ్యం కోసం సాగిన మహత్తర విప్లవ పోరాటంలో మరణించిన అమరులను స్మరించుకుంటూ నవంబరు 1 నుంచి 9వరకు జరుగు అమరవీరుల సభలు జరుపుతున్నామని సీపీఐఎంల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాలలో భాగంగా నేడు ఓటాయి, కొనాపురం, గుండం, ముష్మి లడాయిగడ్డ, రామన్నగూడెం, పోగుల్లపల్లి, పోలారం, కార్లాయి , కొత్తగూడ లో ఉన్న అమరుల స్థూపాలపై జెండా ఎగురవేశారు. ఈ సభలకు సిపిఐ ఎంల్ మాస్ లైన్ కొత్తగూడ, గంగారాం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవన్న మాట్లాడుతూ భూమి కావాలని, పని కావాలని, ఈ దేశంలో సమ సమాజం ఏర్పడాలనే లక్ష్యంతో భారతదేశంలో సాగిన విప్లవ పోరాటంలో వందలు వేల మంది భరతమాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలు త్యాగం చేశారన్నారు. వారి ఆశయమైన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పూనెం ప్రభాకరన్న, సీపీఐమాస్ లైన్ కొత్తగూడ, గంగారాం సంయుక్త మండలాల నాయకులు కంగాల పాపన్న, రాజబోయిన రాజు, గొంది సమ్మన్న బండి పుష్పలీల. చిలువేరు మహేష్ రాజు సోమ్లా నరేందర్, గోపాల్, నితిన్, వీరస్వామి, లక్ష్మీనరసయ్య, భద్రక్క, తినక భూపాల్ గుండె శ్రీను, నాగేశ్వరరావు, కొమ్మన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆలేరు ప్రభుత్వ పాఠశాలలో 1998-99 పదవతరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించినట్లు పూర్వ విద్యార్థులు షరీఫ్, సుధాకర్, జగదీష్, రమేష్, శ్రీనివాస్‌లు తెలిపారు. మండలంలోని ఆలేరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి గురువులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థుల సమ్మేలాన్ని ఘనంగా నిర్వహించుకున్నామన్నారు.తోటి స్నేహితులకు ఆపద వస్తే వారి వెంట ఉండి ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జయ, స్వప్న, సుచరిత, సరిత, పాషా, కిషోర్, నాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం



సీపీఐ(ఎం)మండల మహాసభలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

ప్రజల సొమ్మును, దేశ సంపదను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గుర్తూరు గ్రామంలో మండల 5వ మహాసభ వై.వెంకటయ్య నగర్, పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మల ప్రాంగణంలో బొల్లం మమత, మర్క సాంబయ్య, ఉమ్మగాని యాకయ్య, అధ్యక్షవర్గంగా ఆదివారం జరిగిన 5వ మండల మహాసభకు హాజరై సాధుల శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదల పొట్టలు కొడుతున్నాయని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండటం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజు రోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని వారు విమర్శించారు. పెట్టుబడి దారి అనుకూల ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బిజెపి దేశాన్ని అధోగతి పాలు చేస్తుందని, నిత్యవసర సరుకుల ధరలు పెంచి, అదానికి మాత్రం రుణాలు మాఫీ చేసి వాళ్ళ మెప్పు పొందరన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలుపరచకుండా వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి హైడ్రా లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు పరచకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈమహాసభల ప్రారంభ సూచికగా అమరజీవి కామ్రేడ్ పెరమాండ్ల జగన్నాథం స్థూపం దగ్గర పార్టీ సీనియర్ నాయకులు సాయిమల్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈమహాసభలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, గుణిగంటి మోహన్, మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్, డొనక దర్గయ్య, సోమిరెడ్డి, బంధు నారాయణ, తిలక్‌బాబు, నక్క సైదులు, బోర స్వామి, జమ్ముల శ్రీను, కొమ్మనబోయిన యాకయ్య, వెంకట్ రెడ్డి, మార్క సుధాకర్, పెరుమాండ్ల మధుబాబు, నజీర్, జితేందర్‌రెడ్డి, తాళ్ళ వెంకటేశ్వర్లు, అఫ్జల్‌బీ, మనమ్మ సరోజన, ఎల్లమ్మ, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలపెంపుపై కేవీపీఎస్ హర్షం..

రాష్ట్ర కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-మహబూబాబాద్

: కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) విద్యార్థి సంఘాల దశల వారిగా సాగించిన పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం జరిగిందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక పెరుమాళ్ళ జగన్నాథం భవనంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం జిన్న లచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సాధుల శ్రీనివాస్‌తో కలిసి రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడారు. ప్రీ మెట్రిక్‌లో మూడు నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు రూ.380, 8 నుంచి 10వ తరగతి విద్యార్థుల కు రూ.440, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.600లకు మెస్ చార్జీలు పెరిగాయని బాబు తెలిపారు. అయితే ఈపెంపుదల ధరలకు అనుకూలంగా లేదన్నారు. గత కొంతకాలంగా మెస్‌చార్జీల భారంతో విద్యార్థులు హాస్టల్ నిర్వాహకులు ఇబ్బందులు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో, అట్లాగే గురుకుల పాఠశాలను సర్వే చేయగా సర్వే పత్రాల కార్పొరేషన్ కార్యాలయాలు ముట్టడించడం జరిగిందన్నారు. విద్యార్థుల సమస్యలపై కేవీపీఎస్ విద్యార్థి సంఘాలు పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి గత పది ఏళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను పెంచడం, ప్రభుత్వం స్పందించడంపై అభినందించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిన్నా లచ్చయ్య, మందుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు అంతరాయం కలుగకుండా కులగణన సర్వే నిర్వహించాలి

టీఎస్ యూటీఎఫ్ డోర్నకల్ మండల కమిటీ డిమాండ్



నవతెలంగాణ-గార్ల:

బోధనాభ్యసన ప్రక్రియకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించాలని డోర్నకల్ మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్‌లు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మాత్రమే డ్యూటీ వేసి, ఒక్క పూట పాఠశాల నడిపి మధ్యాహ్నం సర్వే చేయాలనడం ఏమాత్రం ఆచరణ సాధ్యం కాదని, ముమ్మరమైన వ్యవసాయ పనుల రోజులలో పిల్లలను మధ్యాహ్నామే ఇంటికి పంపడాన్ని తల్లిదండ్రులు అంగీకరించరని, పైగా మధ్యాహ్నం సర్వేకు అనుకూలమైన సమయం కూడా కాదని ఆసమయంలో కుటుంబ యజమానులు ఎవరూ ఇంటివద్ద ఉండరని తెలిపారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో సహా ఎక్కువ మందికి డ్యూటీ వేసి తక్కువ ఇళ్ళను కేటాయించవచ్చని, కొందరు ఉదయం, మరి కొందరు మధ్యాహ్నం సమయంలో వంతుల వారీగా సర్వేకు హాజరయ్యేలా చూస్తే బాగుంటుందని, ప్రాథమిక పాఠశాలలు మూడు వారాలపాటు ఒక్క పూటే నిర్వహించాలని ఆదేశించటం వలన విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఓటు నమోదుకు ఆరవ తేదీ చివరి తేదీ కాబట్టి దరఖాస్తులు చేయని ఉపాధ్యాయులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్సీగా రెండోసారి పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డినిభారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



విద్యార్థులకు నష్టం జరగకుండా కులగణన నిర్వహించాలి

పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలి

ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన విద్యార్థులకు నష్టం జరగకుండా నిర్వహించాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వత రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్ లు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పీఎస్ పాఠశాలలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు విధులు కేటాయించడం వల్ల విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. పీఎస్ ఉపాధ్యాయుల తో పాటు హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వామ్యం చేసి పాఠశాలల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి విధిగా మంజూరు చేయాల్సిన డీఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పీఆర్‌సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి, ప్రధాన కార్యదర్శి ఎం.యాకూబ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తండాల చంద్రప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

రఘుపతి కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని కొత్తపేట గ్రామంలో ఇటీవల మరణించిన చిలకబత్తిని రఘుపతి కుటుంబాన్ని ఆదివారం కొత్తపేట, గంధంపల్లి ఎలక్ట్రిషన్ సంఘ సభ్యులు పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి కొత్తపేట గంధంపల్లి గ్రామ ఎలక్ట్రిషన్ యునియన్ తరుపున రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో దేశిని రాంబాబు, పుల్లూరి సుధాకర్, వెంకటేశ్వర్లు, దార రఘుపతి, జగన్, సతీష్, రమేష్, ప్రసాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను మోసగించిన ప్రభుత్వం

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి, టీచర్లకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసగిస్తుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. ఆదివారం సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పి వాటి ఉనికి లేకుండా చేసేందుకు సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నారని, అవి కూడా కులమతాలకు అతీతంగా అందరు పిల్లలు ఒకే కప్పు కింద చదువుకునేలా కాకుండా ఒకే ఆవరణలో వేర్వేరు భవనాల్లో చదువుకునేలా నిర్మించదలిచారని ఆరోపించారు. పిల్లల మనసులను సమీకృతం చేయాల్సిన బాధ్యత వదిలేసి కాంక్రీటు భవనాలను సమీకృతం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇవేకాకుండా రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వైద్య ఖర్చుల బిల్లులు, భవిష్య నిధి నుంచి రుణం తీసుకునే బిల్లులు, సరెండర్ బిల్లులు వంటి అన్ని రకాల బిల్లులను ఒకేసారి చెల్లించి, భవిష్యత్తులో మళ్ళీ బిల్లులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటివప్పుడు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా చెల్లించలేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు బాకీ ఉన్న అన్ని డీఏ లను ఏకమొత్తంగా మంజూరు చేస్తామని చెప్పి ఒక్క డీఏ మాత్రమే ఇవ్వడం తీవ్ర నిరాశకు గురి చేసిందదన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ అమలు చేస్తామన్న వాగ్దానం కూడా బుట్ట దాఖలైందని ఆవేదన వ్యక్తంచేశారు. మెరుగైన వేతన సవరణ అమలు చేస్తామని నమ్మబలికి దాని ఊసే ఎత్తకపోవడం వంటి అంశాలను బట్టి ప్రభుత్వం మోసం చేసిందని టీచర్లు భావిస్తున్నారరన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కుల గణన చేయడానికి ప్రాథమిక పాఠశాలలను మూడు వారాల పాటు ఒక్కపూట నడపాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడుల నిర్వహణకు ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వెతకాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య, బొల్లం శ్రీనివాస్, సైదుల్ పాషా, బలాస్టి రమేష్, సువర్ణ, జిల్లా కార్యదర్శులు మల్లెల సాంబయ్య, చీకటి ఉపేందర్‌లు పాల్గొన్నారు.

నేడు ఎన్యూమరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-గార్ల:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుండి నిర్వహించనున్న సాంఘిక ఆర్థిక సర్వే లో పాల్గొనున్న ఎన్యూమరేటర్లకు నేడు(సోమవారం) స్థానిక రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రవీందర్, ఎంపిడివో మంగమ్మలు ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఎన్యూమరేటర్లకు మధ్యాహ్నం 1గంట వరకు రైతు వేదికకు చేరుకోవాలని, రెండు గంటలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. మండల వ్యాప్తంగా ఎంపికైన ఎన్యుమరేటర్లు సమయ పాలన పాటించి హాజరు కావాలని ఆదేశించారు.

అరుణ్‌గౌడ్ చిత్రపటానికి నివాళులు



నవతెలంగాణ-గార్ల:

ఇటివల ఖమ్మంలో అనారోగ్యంతో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగి, అభ్యుదయ వాది, కవి, రచయిత బూడిద అరుణ్‌గౌడ్ చిత్ర పటానికి ఆదివారం సీపీఐ(ఎం) ఐద్వా అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రానికి చెందిన అరుణ్‌గౌడ్ కవిగా, రచయితగా, వామపక్ష అభిమానిగా మండలంలో ఉద్యోగస్తులకు, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, వృత్తిరీత్యా ఖమ్మంలో స్థిరపడిన అరుణ్‌గౌడ్ ఎంపీడీవో వృత్తితో పాటు, అనేక రంగాలలో కృషి చేస్తూ మండల, జిల్లా ప్రజలచే ప్రశంసలు పొందారని అరుణ్ గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, గునిగంటి రాజన్న, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సీపీఐ(ఎం), ఐద్వా నాయకులు కె.మహేశ్వరావు, ఎస్.నాగరాజు, టి.నాగేశ్వరావు, కె.ఉపేందర్, తాళ్లపల్లి రమా, కె.సుజాత, బి.లక్ష్మీ, టి.పద్మ రాంబాయి తదితరులు ఉన్నారు.

మండల పురప్రముఖులు, ఉద్యోగులు నివాళులు

మండల కేంద్రానికి చెందిన బూడిద అరుణ్ గౌడ్ సంతాప సభ ఆదివారం ఖమ్మంలోని ఆయన స్వగృహంలో జి.మురళీతారకరామారావు అధ్యక్షతన జరగగా మండల ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు ఉద్యోగస్తులు అరుణ్‌గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ అజ్మీర బాన్సిలాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పురప్రముఖులు డాక్టర్ గోపగాని శంకర్ రావు, టి.సమ్మయ్య, టి.కృష్ణ, కత్తి సత్యం, బి.సమ్మయ్య, గంటే భాస్కర్, బుచ్చయ్య, నర్సయ్య ఎ.శంకర్, కవులు, రచయితలు తదితరులు ఉన్నారు..

ఎంబీబీఎస్ సీటు సాధించిన అమూల్యకు సన్మానం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బోడ వీరస్వామి లెక్చరర్ -అరుణ దంపతుల కుమార్తె అమూల్య నీట్ పరీక్ష రాసి ప్రభుత్వ కోటాలో మహబూబ్‌నగర్ జీఎంసీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా బోడ లాక్యనాయక్-జూని కుటుంబసభ్యులు, స్నేహితులు అమూల్యకు శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ సన్మానం చేశారు. ఈసందర్భంగా శనివారం అమూల్యను శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అత్యుత్తమ వైద్య విద్య సీట్‌ను పట్టుదలతో సీటు సంపాదించడం ఎంతో గర్వకారణమని, అమూల్యను ఆదర్శంగా తీసుకొని కుటుంబంలో చదువుతున్న వారు మరింత ముందుకు సాగాలని సూచించారు. పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్‌గా రాణించి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కోర్సును పూర్తిచేసి డాక్టర్‌గాపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న పెద్దనాన్న బాబాయ్‌లు బోడ వీరన్న, బోడ భిక్షంలు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు బోడ వీరభద్రం (లెక్చరర్) బోడ శ్రీను, బోడ శ్రీను, బోడ వెంకన్న (కానిస్టేబుల్), బోడ నరేష్, బోడ ప్రశాంత్, భూక్య సురేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన విహార యాత్ర

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని దొరవారి వేంపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా వరంగల్‌లో ఉన్న వేయి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, పోర్టలను సందర్శి ంచారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సువర్ణపాక క్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులను ఏడాదికోసారైనా విజ్ఞాన, విహార యాత్రకు తీసుకువెళ్లడం విద్యా ప్రణాళికలో ఓ భాగం. పుస్తకాల్లో చదవిన విషయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా చూడడం వల్ల అవి పిల్లల మనోఫలకాలపై శాశ్వతంగా ముద్ర వేస్తాయి. చారిత్రక ప్రదేశాలు దర్శించడం వల్ల వారికి భారతీయ సంస్కృతి, వారసత్వ సంపద పట్ల అభిమానం, గౌరవం, మానసిక వికాసం కలుగుతుందని, విద్యార్థులకు చదువుతోపాటు వినోద విహారయాత్రలు, ఆటలపోటీలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈవిజ్ఞాన విహారయాత్రలో ఉపాధ్యాయినిఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్యగౌడ్



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ఎలబోయిన ఉమా-శ్రీనివాస్‌ల కూతురు సాయి భార్గవి-పెళ్లి కుమారుడు శివకుమార్‌ల వివాహ మహోత్సవానికి చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆదివారం హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు రవి, పబ్బతి ప్రశాంత్ గౌడ్, మెట్టు రవీందర్, చాగంటి రాము, పబ్బతి సారంగం, చాగంటి శ్రీను, ముదురుకోల సందీప్, పలుస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్, సైదుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

నవతెలంగాణ-బయ్యారం:

సురేష్, సైదుల ఆశయ సాధన కై ఉద్యమించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరళీకష్ణ అన్నారు.మండలంలోని గురిమేళ్ళ గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.కె బాబు అధ్యక్షతన సురేష్, సైదులు సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా సురేష్ స్మారక స్తూపం పై పార్టీ గ్రామ కార్యదర్శి ఉకే సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జరి ఈ సంస్కరణ సభలో ముఖ్య వక్తగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరళీకష్ణ పాల్గొని మాట్లాడుతూ.. అమరుల ఆశయ సాధనకై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాలకు మద్దతివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్, అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపయ్య నాయకులు సమ్మయ్య, నరసయ్య భద్రయ్య వీరన్న, వీరక్క, రమణ, అనసూయ, యాకయ్య జమీల, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ..

ఒకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-పెద్దవంగర:

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొ ంది. ఈప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్‌కు చెందిన జలగం యాకయ్య తాపీ మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. వ్యక్తిగత పనుల నిమి త్తం ఆదివారం సాయంత్రం తొర్రూరు వైపు వెళ్తున్న క్రమంలో తిరుమలగిరి నుండి అటుగా వెళ్తున్న లారీ వెనుక భాగం ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. తీవ్ర గాయాలు కాకపోవడంతో ఆయనను స్థానికులు చికిత్స నిమిత్తం తొర్రూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై ఎస్సై క్రాంతి కిరణ్ ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.



అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లబెల్లి

ఈ నెల ఒకటో నుంచి 9 తేదీ వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాలలో భాగంగా నవంబర్ 9వ తేదీన మండలంలోని మేడపల్లి ముద్దుబిడ్డ లైన విప్లవ విద్యార్థి సంఘ నాయకుడు దుస్సా చేరాలు, పార్టీ నాయకులు రాయల రమేష్, అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా నాయకులు మార్తినేని సంపత్‌రావు, తక్కళ్లపల్లి బాబురావు, జగినపల్లి వెంకన్న, దేవరాజు వెంకన్న, కొమరయ్య, అజ్మీర బాపూ సంస్మరణ సభను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీడివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ కోరారు. ఆదివారం మండలంలోని మేడపల్లి గ్రామంలో గల అమరవీరుల స్థూపాల వద్ద ఈనెల 9వ తారీకు జరిగే అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ నాయకులు, రైతు కూలి సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఈ నెల 5న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సదస్సును ఈ నెల 5న హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇంచార్జ్ నామిండ్ల క్లైమెంట్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సహాయ నిధి కింద దళిత కుటుంబాలకు రూ.12లక్షలను ప్రభుత్వం ఇచ్చేలా అన్ని జిల్లాల్లో సైకిల్ యాత్రలు, పాదయాత్రలు చేస్తామన్నారు. ఎస్సీల వర్గీకరణ జరిగే వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 5ప జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సుకు వరంగల్ జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని క్లైమెంట్ పిలుపునిచ్చారు.





వామపక్షాల ఐక్యత దేశానికి రక్షణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రస్తుత పరిస్థితులలో వామపక్షాల ఐక్యత కావడం ద్వారానే దేశానికి తగిన రక్షణ ఉంటుందని ఎంసిపిఐ నాయకులు అన్నారు. ఆదివారం నగరంలోని ఓంకార్ భవన్‌లో నవంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానభవన్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సు పోస్టర్ ను ఎంసిపిఐ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తుల ప్రమాదం నుండి దేశాన్ని కాపాడేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను, కార్మికులను,, బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రశ్నించే మేధావులు సైతం జైల్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వామపక్షాలు ఒక్కతాటిపైకి వచ్చి పోరాడితేనే సమాజంలోని అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నగేష్, ఐలయ్య, రవి, శివ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన మోడెం రాజన్న, రమేష్ గార్ల తల్లి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, తక్కలపల్లి సంపత్ రావు, కరిమిళ్ల దుర్గారావు, జుట్టుకొండ పెద్ద నరసయ్య, చిన్న నర్సయ్య, కోటి, దాడి సదానందం, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పట్టాపురం వెంకట్ రాజ్, ఎల్లగౌడ్, కొమురయ్య, సారంగం, ఎర్రం రమేష్, బైరి రాజు(డింపుల్), పొనుగోటి దేవేందర్, కట్బోజు బ్రహ్మచారి, పంతంగి రాకేష్, సురేష్, మల్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి మాజీ సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోరుగుట్ట తండా గ్రామ పంచాయితీ పరిధిలో గల జగ్గుతండాకు చెందిన గుగులోత్ జేత్‌రాం కుమారుడు అఖిల్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ సర్పంచ్ బానోతు వెంకన్ననాయక్ ఆదివారం పరామర్శించి అతనికి మనో ధైర్యం కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.



జయరాజ్‌కు మాజీ కార్పొరేటర్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్‌హెచ్ఆర్‌సి రాష్ట్ర అధికార ప్రతినిధి పర్వతగిరి మండల ఇన్చార్జి గారే జయరాజ్ సోదరుడు కమలాకర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం పెద్దమ్మగడ్డ (వరంగల్) మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా నాయకులు బోడ డిన్నా కాంగ్రెస్ పార్టీ హన్మకొండ నాయకులు కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గీసుకొండ



మండలములోని కొమ్మాల ప్రభుత్వ పాఠశాలలో 2011-12 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల రోజుల్లో గడిపిన చిన్న నాటి జ్ఞాపకాలను విద్యార్థులు గుర్తు చేసుకొని ఒకరితో ఒకరు ఆత్మీయతను పంచుకున్నారు. వారికి విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, సుదాకర్, కుమారస్వామి, నారాయణ, అనితారాణి, రాంమనోహర్, సుధీర్‌బాబు, సునీతాదేవి, విద్యార్థులు జే స్వప్న, వి సునీత, టి కొమలత, టి సతీష్, కే వంశీ, జె సతీష్, జె రవి,ఎండీ చాంద్‌పాషా, ఎస్ త్రినేష్, పి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి కోసం పోరాటాలు చేయాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు



సమాజ అభివృద్ధి కోసం యువకులంతా పోరాటాలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ కోరారు. ఆదివారం డీవైఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో డీవైఎఫ్ఐ 44ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సద్దాం హుస్సేన్ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రత్నం రాజేందర్ హాజరై మాట్లాడుతూ నిరుద్యోగులు, ప్రజలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం డీవైఎఫ్ఐ ఆవిర్భవించబడిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ అతిపెద్ద యువజన సంఘంగా డీవైఎఫ్ఐ కొనసాగుతుందని తెలిపారు. దేశంలో వివిధ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి కొత్త ఉద్యోగాల సృష్టించి ఉద్యోగ, ఉపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం నేడు బడా కార్పొరేటర్ శక్తులకు అమ్ముడుపోయి ఉద్యోగ ఉపాధి నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, రైతులకు కూడా అనేక వాగ్దానాలు చేసి ఆరు గ్యారెంటీల పేరుతో ఒక్క గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తూ రైతుబంధు రుణమాఫీ లాంటి అంశాలను దాటవేస్తూ మాయమాటలు చెప్పి ప్రజలను యువతకు నిరాశకు గురి చేసిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా గ్రామం నుండి పట్టణ స్థాయి వరకు విద్యార్థుల నిరుద్యోగుల ప్రజలు అందరి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల కోసం యువకుల కోసం క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి నిరుపేద యువతకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో క్రీడలు ఆడే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా జాబ్ క్యాలెండర్ల ద్వారా ఉద్యోగాలను పారదర్శంగంగా భర్తీ చేసి స్థానికంగా నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి సద్దాం హుస్సేన్ రాజ్ కుమార్ హరీష్ దేవేందర్ మహేష్ సాగర్ పాల్గొన్నారు.

బీసీ కులగణను వ్యతిరేకించడం సిగ్గు చేటు

కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్

నవతెలంగాణ-నెక్కొండ



రాష్ట్రంలో చేపడుతున్న బీసీ కులగణను వ్యతిరేకించడం సిగ్గుమాలిన చర్య అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అన్నారు. నెక్కొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డితో కలిసి అశోక్ మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటా పెంచేందుకు బీసీ కులగలను చేపడుతుంటే హర్షించేది బోయి విమర్శించడం సిగ్గుమాలిన చర్యయని దుయ్యబట్టారు. బీసీలకు రిజర్వేషన్‌లను పెంచడానికి బీఆర్ఎస్ పార్టీ అనుకూలమా వ్యతిరేకమా చెప్పాలని డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రమిస్తే అప్పుల కుప్పగా చేసిన బీఆర్ఎస్ పార్టీ నేడు ఆ అప్పుల మిత్తి కట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడుతుందన్నారు. రాష్ట్రం రాకముందు చెప్పులు లేని బీఆర్ఎస్ నాయకులు కోట్లకు ఎలా పడిగెత్తారో చెప్పాలన్నారు. అక్రమంగా సంపాదించక పోతే భయం ఎందుకని, రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న విమర్శించడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే రైతులు తీసుకున్న అప్పుకు మిత్తికి సరిపోలేదని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తే విమర్శించడం తగదన్నారు. నెక్కొండకు సివిల్ హాస్పిటల్‌ను తీసుకురావాలని మాట్లాడే బీఆర్ఎస్ నాయకులు అధికారం ఉన్నప్పుడు గుడ్డి గుర్రానికి పండ్లు తోమార అనివిమర్శించారు. నెక్కొండను మాజీ మంత్రి హరీష్‌రావు దత్తత తీసుకొని ఏం చేశారో చెప్పాలని అ దత్తపుత్రున్నె డిమాండ్ చేస్తున్నామన్నారు. మొన్నటి అసెంబ్లీ దొంగ హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మలేదని ప్రజలు గుణపాఠం చెప్పిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, జమ్ముల సోమయ్య బొమ్మర బోయిన రమేష్ పాల్గొన్నారు.

మహోనీయుల ఆశయ సాధనే జ్ఞాన వేదిక లక్ష్యం

జ్ఞాన వేదిక కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ పసునూరి దయాకర్

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండల కేంద్రంలో యూత్ ఫర్ డెమోక్రటిక్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలతో కూడిన విజ్ఞాన కేంద్రాన్ని వరంగల్ పార్లమెంట్ మాజీ సభ్యులు పసునూరి దయాకర్ ప్రారంభించారు ఆదివారం రోజున వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానాన్ని ప్రజలలో యువతలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించి గ్రామగ్రామాన మహనీయుల ఆలోచన విధానాన్ని వ్యాప్తింపచేసేలా జ్ఞాన సమాజం నిర్మాణం కోసం జ్ఞాన వేదిక పని చేస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థ పని విధానంగానేక కార్యక్రమాలు నిర్వహించి నూతన కార్యక్రమంగా విజ్ఞాన వేదిక కేంద్రాన్ని ఏర్పాటుచేసిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్‌ను ఆయన అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ విజ్ఞాన వేదిక విద్యా అవగాహనపై ఆర్థిక అభివృద్ధి కోసం సామాజికపరమైన అంశాలను చర్చించి రాజకీయ అభివద్ధి వేదికగా పని చేస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనలో భారత రాజ్యాంగం పట్ల అవగాహనతో పాటు గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ,వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, అంబేద్కర్ వాది వ్యాపారవేత్త ఇల్లందుల సుదర్శన్, మాదిగ జేఏసీ నాయకులు మిద్దపాక రవీందర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జన్ను రాములు, చిన్నపాక శ్రీనివాస్, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, వల్లందాస్ వెంకన్న కంచర్ల మహేష్, గోలి సుధాకర్ చిన్న పెళ్లి రాజు, మారతల్లి ఎల్లయ్య, జంగిలి బాబు, జన్ను రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి చెందిన వజ్జంతి తులసి-రంజిత్ దంపతుల కుమార్తె స్రావిక నూతన వస్త్ర అలంకరణ ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ ఈర్య నాయక్, కుండే కుమారస్వామి, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్, పోలెపెల్లి భిక్షపతి, తోట రాము, మాచెర్ల ఎల్లగౌడ్ ,లక్క విజయ్, లక్కరాజు,కందిక ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆదర్శయూత్ బియ్యం అందజేత

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సొన్నాయిల లక్ష్మయ్య కుటుంబానికి గ్రామ ఆదర్శ యూత్ సభ్యులు క్వింటా బియ్యం అందించి అండగా నిలిచారు. మృతుని కుమారులు శ్రీనివాస్, రాజును పరామర్శించి యూత్ సభ్యులు ధైర్యం చెప్పారు. గ్రామంలో మరణించిన కుటుంబాలకు ఆదర్శ యూత్ తరపున బియ్యం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు.



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వాకథాన్

నవతెలంగాణ-వరంగల్

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం ఆదివారం వరంగల్ పట్టణంలో వాకథాన్ నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వరంగల్ ప్రాంతీయ కార్యాలయ రీజినల్ మేనేజర్ నారాయణ్‌ప్రసాద్ నాయక్ బ్యాంక్ అధికారులు, సిబ్బందితో విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు ఎమ్. ప్రసాద రావు, కే.ఎమ్. పర్వేజ్, రీజినల్ విజిలెన్స్ అధికారి మల్లికార్జున్ కె, ప్రాంతీయ కార్యాలయ అధికారులు, బ్రాంచ్ మేనేజర్లు ఐఓబీ సిబ్బంది, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా సదానందం

నవతెలంగాణ-పర్వతగిరి

టిఎన్‌జిఓ భవన్ హైదరాబాద్‌లో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్లెపు సదానందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ మరియు సల్లూరి రఘు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ(ఎం) ములుగు మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం సర్వాపూర్ గ్రామంలో సీపీఐ(ఎం) 4వ మహాసభ గుండెబోయిన రవి గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సభ అనంతరం ఆ పార్టీ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల కార్యదర్శిగా ఎండీ గఫూర్ పాషా, కమిటీ సభ్యులుగా గుండెబోయిన రవిగౌడ్, కొర్ర రాజు, రత్నం ప్రవీణ్, ధబకట్ల శోభన్, భూక్య రూప్సింగ్, పాయం ఫాతిమా, ఎండీ సద్దాంహుస్సేన్, జన్ను దేవేందర్, కల్వల రవీందర్, పురుషోత్తం, మొగిలి, రమేష్, బిక్కినేని కొండలరావు, ఆహ్వానితులుగా గొల్లపల్లి యాకయ్య ,కడారి రాజయ్య, బొమ్మిడి లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎస్‌జీఎఫ్‌కు ఎంపికైన విద్యార్థి, పీఈటీకి అభినందన

నవతెలంగాణ-ములుగు

మండలంలోని దేవగిరిపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన మామిడి అరవింద్ ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 17 హకీ క్రీడలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగాల సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థి అరవింద్‌ను పిఈటి లక్ష్మణ్‌ను అభినంధించి శుభాకాంక్షలు తెలిపారు. అరవింద్ ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని, ఈ నెల 5నుండి 7వరకు సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్రస్థాయిలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేహమూద్,, రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన బచ్చలి రామయ్య ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా ఆదివారం సందర్శించి, పరామర్శించి ఓదార్చారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మృతుని దశదినకర్మకు 50కేజీల బియ్యం, రూ.5వేలు నగదు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ అనిల్, సీనియర్ నాయకులు అట్టం సమ్మయ్య, బత్తిని రాజు, జంగా వెంకటరామిరెడ్డి, మెండు సంజీవరెడ్డి, భోజారావు, కొక్కెర పూర్ణచందర్, రాణా రమేష్, నారాయణ, సంపత్, శ్రీకాంత్, దుర్గ ప్రసాద్, రమేష్, కార్తీక్, నరేందర్, రాకేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

మెస్, కాస్మొటిక్ చార్జీల పెంపు హర్షణీయం

ఎస్సీ హాస్టల్ హెచ్ డబ్ల్యు ఓ రవి కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం హర్షణీయమని పర్వతగిరి ఎస్సి బాయ్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్సి బాలుర వసతి గహంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను వారి తల్లితండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మెస్,కాస్మోటిక్ చార్జీల పెంపు పేద విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ట్యూటర్స్ జయరాజ్, సురేష్, హాస్టల్ సిబ్బంది సునీల్, సంతోష్, సాంబయ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం

నవతెలంగాణ-తాడ్వాయి



తెలంగాణ ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచినందుకు ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు హాస్టల్ వార్డెన్ లక్ష్మితో కలిసి, హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం

నవతెలంగాణ-ములుగు

హాస్టల్ విద్యార్థులు చార్జీలు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల జగ్గన్నపేట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. హాస్టల్ విద్యార్థులకు రూ.1500 నుండి రూ, 2100 కు ప్రభుత్వం పెంచడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. దాంతోపాటు కాస్మోటిక్ చార్జీలకు కూడా పెంచడంతో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. దానికి మంత్రి సీతక్క డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని శివనగర్ 11కేవీ, మామునూర్ 11కేవీ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా పరిశీలన నిమిత్తమై సోమవారం శివనగర్, ఏసిరెడ్డి నగర్, మామునూర్ మెయిన్‌రోడ్, పోలీస్‌స్టేషన్, మామునూర్ గ్రామంలో డైరీ ఫార్మ్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని వరంగల్ డీ ఈ మల్లికార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.